www.peoplesnews.in

హైదరాబాద్

పీపుల్స్ న్యూస్

ప్రజల గొంతుక...

దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 149 మంగళవారం, అక్టోబర్ 13, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

ఎన్నికల్లో ఓటమి భయంతోనే

'సర్' అమలు

● సీఎం రేవంత్‌రెడ్డి ● ఓటర్ల జాబితా నుంచి పేర్ల తొలగింపుపై కేంద్రాన్ని నిలదీత



న్యూఢిల్లీ,అక్టోబర్ 12 : ఓటమి భయంతోనే కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను అమలు చేస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఓటర్ల జాబితా నుంచి అర్హులైన వారి పేర్లను తొలగిస్తున్నారంటూ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. సోమవారం ఢిల్లీలో ఇండియా కూటమి ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో తెలంగాణ మంత్రులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన పాల్గొన్నారు.జనాభా పెరుగుతున్న సమయంలో ఓటర్ల సంఖ్య ఎలా తగ్గుతుందని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. దేశంలో ఇప్పటికే 13 కోట్ల ఓట్లు తొలగించారంటూ ఆయన ఆరోపించారు. ఓటు హక్కు ప్రతి పౌరుడికి

మిగతా2లో...



ఆరు రాష్ట్రాలకు

కొత్త గవర్నర్లు

నలుగురికి తొలిసారి అవకాశం.. ఇద్దరు గవర్నర్ల బదిలీ

నియామకాలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం

న్యూఢిల్లీ,అక్టోబర్ 12 : దేశంలోని ఆరు రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను నియమిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కీలక నిర్ణయం తీసుకున్నారు. కేరళ, తమిళనాడు, ఒడిశా, కర్ణాటక, ఉత్తరాఖండ్, సిక్కిం రాష్ట్రాలకు సంబంధించి కొత్త నియామకాలు, బదిలీలు చేపట్టారు. ఈ మేరకు రాష్ట్రపతి భవన్ అధికారిక ప్రకటన విడుదల చేసింది. కొత్త గవర్నర్లు బాధ్యతలు స్వీకరించిన తేదీ నుంచి ఈ నియామకాలు అమల్లోకి రానున్నాయి.**ఆరుగురు గవర్నర్ల వివరాలు** సిక్కిం గవర్నర్‌గా ఉన్న ఓం ప్రకాశ్

మిగతా2లో...

పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్

స్వర్గధామం

● రాష్ట్రాభివృద్ధిలో పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావాలి ● డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ● రూ.6,347 కోట్ల పెట్టుబడులు.. 18 వేల మందికి ఉపాధి అవకాశాలు



2లో

దేశవ్యాప్తంగా 5 వేల ఆలయాల నిర్మాణానికి

భారీ ప్రణాళిక



2లో

ఆర్టీసీ - మెట్రో ఉమ్మడి పాస్ చార్జీలపై

పునఃసమీక్ష

సామాన్యులకు అందుబాటులో ఉండేలా ధరల నిర్ణయం

త్వరలో ఉన్నతాధికారులతో సమావేశం: మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్:అక్టోబర్ 12 : హైదరాబాద్‌లో ప్రయాణికులకు ఆర్టీసీ, మెట్రో సేవలను కలిపి అందించే ఉమ్మడి పాస్ చార్జీలను తెలంగాణ ప్రభుత్వం పునఃసమీక్షించనుంది. ప్రస్తుత ధరలు సామాన్యులకు భారంగా ఉన్నాయంటూ ఫిర్యాదులు రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రయాణికులకు అందుబాటులో ఉండేలా చార్జీలను సవరించే అంశాన్ని పరిశీలిస్తామని వెల్లడించారు. **రోజువారీ పాస్ రూ.400.. నెలవారీ పాస్ రూ.8,500** ప్రస్తుతం ఆర్టీసీమెట్రో ఉమ్మడి పాస్ రోజువారీ ధర రూ.400గా, నెలవారీ ధర రూ.8,500గా ఉంది. ఈ ధరలపై ప్రయాణికుల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం పునఃపరిశీలనకు సిద్ధమైంది. ముఖ్యంగా నిత్యం ఉద్యోగాలు,

మిగతా2లో...



మహిళలకు 50 శాతం సీట్లు కేటాయిస్తాం: కవిత

హైదరాబాద్,అక్టోబర్ 12 : తమ పార్టీ తరఫున మహిళలకు 50 శాతం సీట్లు కేటాయిస్తామని తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. ఇతర రాజకీయ పార్టీలు రిజర్వేషన్లు అమలు చేసినా, చేయకపోయినా తమ పార్టీ మహిళలకు సగం సీట్లు ఇస్తుందని స్పష్టం చేశారు. మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహించడంతో పాటు మహిళలు, బహుజనుల సంక్షేమం కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ దిశగా తనకు ప్రజలు ఆశీర్వాదం అందించాలని విజ్ఞప్తి చేశారు. బంజారాహిల్స్‌లోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో

మిగతా2లో...

సీ-ఈసీపై జనాగ్రహం..

ఢిల్లీలో ఇండియా కూటమి భారీ ప్రదర్శన

ఓటు హక్కుల పరిరక్షణకు నినాదాలు.. జ్ఞానేశ్ కుమార్ రాజీనామాకు డిమాండ్



న్యూఢిల్లీ, 12 : ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఇండియా కూటమి నేతలు సోమవారం ఢిల్లీలో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై నిరసన వ్యక్తం చేశారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును పరిరక్షించాలని, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత ఉండాలని డిమాండ్ చేస్తూ సుప్రీంకోర్టు వైపు ర్యాలీగా బయలుదేరారు.లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్, తెలంగాణ

మిగతా2లో...

ఎల్‌నినోపై ప్రభుత్వానికి స్పష్టమైన

కార్యాచరణ ఏదీ?

రైతులు, కూలీలకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలి: హరీశ్‌రావు



హైదరాబాద్,అక్టోబర్ 12 : ఎల్‌నినో ప్రభావంతో వ్యవసాయ రంగం ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు ప్రణాళిక రూపొందించాలని బీఆర్ఎస్ ఎల్పీ ఉపనేత, మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. రైతులు, వ్యవసాయ కూలీలు ఇబ్బందులు పడకుండా ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు.తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నీటి కొరత, విద్యుత్ సమస్యలతో రైతులు

మిగతా2లో...

సుప్రీంకోర్టును రాజకీయ వివాదాల్లోకి లాగొద్దు

- సీజేఐ సూర్యకాంత్



న్యూఢిల్లీ,అక్టోబర్ 12 : సుప్రీంకోర్టును రాజకీయ వివాదాల్లోకి లాగవద్దని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ స్పష్టం చేశారు. ఢిల్లీలో కొనసాగుతున్న నిరసనల కారణంగా న్యాయస్థాన కార్యకలాపాలకు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కక్షిదారుల రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలగకూడదని సూచించారు. ప్రజాస్వామ్యంలో నిరసనలు తెలిపే హక్కు ఉన్నప్పటికీ,

మిగతా2లో...

ఆర్టీసీ – మెట్రో ఉమ్మడి పాస్ చార్జీలపై పునఃసమీక్ష

(మొదటి పేజీ తరువాయి)

వ్యాపారాలు, ఇతర అవసరాల కోసం ప్రయాణించే వారికి పాస్ ధరలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నా యి. **ఉన్నతాధికారు లతో చర్చించి నిర్ణయం** ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచనల మేరకు ఉమ్మడి పాస్ చార్జీలను పునఃసమీక్షించనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ అంశంపై త్వరలోనే ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించి, ప్రయాణికులకు అనుకూలంగా ఉండే ధరలపై నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో ప్రజా రవాణా సేవలను వినియోగించే ప్రయాణికులకు ఆర్థిక భారం తగ్గించే దిశగా ప్రభుత్వం తీసుకునే నిర్ణయంపై ఆసక్తి నెలకొంది. అయితే సవరించిన చార్జీలపై ప్రభుత్వం ఇంకా తుది నిర్ణయం ప్రకటించాల్సి ఉంది.

మోదీకి కేసీఆర్ గతే: పొంగులేటి



హైదరాబాద్,అక్టోబర్ 12 : ప్రజల గొంతును అణచివేయాలని చూస్తే వారికి రాజకీయంగా తగిన గుణపాఠం తప్పదని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికి, రాజకీయ పార్టీలకు ఉందని పేర్కొన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నా చౌక్ ప్రధాన వేదికగా ఉండేదని పొంగులేటి గుర్తుచేశారు. అయితే, కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ధర్నా చౌక్‌ను తొలగించి ప్రజల నిరసన హక్కును అడ్డుకుందని విమర్శించారు. నిరసన తెలిపే అవకాశాలను పరిమితం చేసినందుకు ప్రజలు ఎన్నికల్లో తగిన సమాధానం చెప్పారని అన్నారు.కేసీఆర్ అనుసరించిన విధానాలనే ప్రస్తుతం కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అనుసరిస్తోందని పొంగులేటి ఆరోపించారు. ఢిల్లీలో జంతర్‌మంతర్ వంటి ప్రాంతాల్లో నిరసనలు తెలిపే హక్కులపై ఆంక్షలు విధించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను వినకుండా, ప్రతిపక్షాలకు తమ అభిప్రాయాలను వ్యక్తం చేసే అవకాశం లేకుండా చేయడం సరికాదన్నారు.ప్రజల గొంతును అణచివేయాలని చూసే పాలకులకు ప్రజలే తగిన సమాధానం చెబుతారని పొంగులేటి హెచ్చరించారు. నిరసన హక్కును గౌరవించాలని, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని ఆయన కోరారు.

ఆరు రాష్ట్రాలకు కొత్త గవర్నర్లు

(మొదటి పేజీ తరువాయి)

మాథుర్‌ను కేరళ గవర్నర్‌గా నియమించారు. కేరళ గవర్నర్‌గా ఉన్న రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్‌కు తమిళనాడు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇక ఒడిశా గవర్నర్‌గా బ్రజ్ మోహన్ రామ్, కర్ణాటక గవర్నర్‌గా డాక్టర్ సుధా యాదవ్, ఉత్తరాఖండ్ గవర్నర్‌గా డాక్టర్ ధాల్ సింగ్ బిసేన్, సిక్కిం గవర్నర్‌గా దుష్యంత్ గౌతమ్‌ను నియమించారు. **నలుగురికి కొత్త బాధ్యతలు** ఈ నియామకాల్లో భాగంగా బ్రజ్ మోహన్ రామ్, సుధా యాదవ్, ధాల్ సింగ్ బిసేన్, దుష్యంత్ గౌతమ్‌లకు కొత్తగా గవర్నర్ బాధ్యతలు అప్పగించారు. మరోవైపు ఓం ప్రకాశ్ మాథుర్, రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్‌లను ఇతర రాష్ట్రాలకు బదిలీ చేశారు. ఆయా రాష్ట్రాల్లో రాజ్యాంగబద్ధమైన బాధ్యతలను నిర్వహించేందుకు ఈ నియామకాలు చేపట్టినట్లు రాష్ట్రపతి భవన్ ప్రకటనలో పేర్కొంది.దేశంలోని ఆరు రాష్ట్రాల్లో గవర్నర్ల మార్పులతో ఆయా రాష్ట్రాల రాజ్యాంగపరమైన వ్యవహారాల్లో కొత్త నియామకాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. కొత్త గవర్నర్లు బాధ్యతలు స్వీకరించిన తర్వాత అధికారికంగా తమ విధులను ప్రారంభించనున్నారు.

పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ స్వర్గధామం

కాకినాడ అక్టోబర్ 12 : ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులకు స్వర్గధామంగా తీర్చిదిద్దుతున్నామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. పారిశ్రామికవేత్తలు లాభాలతోపాటు దేశాభివృద్ధికి ప్రాధాన్యమివ్వాలని కోరారు. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన అనుమతులు, ప్రోత్సాహకాలను వేగంగా అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కాకినాడ జేఎన్‌టీయూలో సోమవారం నిర్వహించిన భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) ప్రాంతీయ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.గత ప్రభుత్వ హయాంలో పరిశ్రమల ఏర్పాటుకు ఇబ్బందులు ఉండేవని పవన్ కల్యాణ్ విమర్శించారు. ప్రస్తుతం పెట్టుబడిదారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, రాష్ట్రంలో అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. పరిశ్రమల ద్వారా స్థానిక ప్రజలకు ఉపాధి కల్పించడంతోపాటు ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. **రూ.6,347 కోట్ల పెట్టుబడులతో కొత్త అవకాశాలు**కాకినాడలో నిర్వహించిన సీఐఐ ప్రాంతీయ సదస్సులో 16 అవగాహన ఒప్పందాల ద్వారా రూ.4,652 కోట్ల పెట్టుబడులకు



సంబంధించిన కార్యక్రమాలతోపాటు, రూ.2,090 కోట్లతో నాలుగు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు జరిగినట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. వీటి ద్వారా సుమారు 18 వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ఈ పెట్టుబడులు కాకినాడ, పరిసర ప్రాంతాల పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. **714 ప్రాజెక్టుల ద్వారా రూ.22.6 లక్షల కోట్ల పెట్టుబడులు** 2024 జూన్ నుంచి రాష్ట్రానికి 714 ప్రాజెక్టుల రూపంలో రూ.22.6 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చినట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. వీటిలో రూ.16.6 లక్షల కోట్ల ప్రాజెక్టులకు అనుమతులు పూర్తయ్యాయని, రూ.4.7 లక్షల కోట్ల ప్రాజెక్టులు కార్యరూపంలోకి వచ్చాయని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా 7.1 లక్షల ఉద్యోగాలు అందుబాటులోకి రానున్నాయని వివరించారు. పరిశ్రమలు వాస్తవంగా ప్రారంభమయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. **పర్యావరణ పరిరక్షణతో సమగ్ర అభివృద్ధి**కాకినాడలో నౌకా నిర్మాణం, గ్రీన్ హైడ్రోజన్, ఆహార శుద్ధి, ఆక్వా పరిశ్రమలకు అవకాశాలు ఉన్నాయని పవన్ కల్యాణ్ అన్నారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లోనూ పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉపాధి కల్పించాలని పారిశ్రామికవేత్తలను కోరారు. రాష్ట్ర తీర ప్రాంత పరిరక్షణతోపాటు పచ్చదనం పెంపునకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు. అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందేలా పర్యావరణహిత పారిశ్రామిక విధానాలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మంత్రులు టీజీ భరత్, బీసీ జనార్దన్ రెడ్డి, కందుల దుర్గేష్, ఎంపీలు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, హరీష్ మాధుర్, సానా సతీష్ బాబు, ఎమ్మెల్యేలు వనమాడి వెంకటేశ్వరరావు, పంతం వెంకటేశ్వరరావు, సీఐఐ ఆంధ్రప్రదేశ్ వైస్ ఛైర్మన్ సాంబశివరావు పాల్గొన్నారు.

దేశవ్యాప్తంగా 5 వేల ఆలయాల నిర్మాణానికి భారీ ప్రణాళిక

అమరావతి: అక్టోబర్ 12 :దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత విస్తరించడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో ఆలయాల నిర్మాణాన్ని ప్రోత్సహించే దిశగా 5 వేల ఆలయాల నిర్మాణానికి ప్రణాళిక రూపొందించారు. ఈ లక్ష్యాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు వేగవంతం చేయాలని అధికారులు సూచించారు. ముఖ్యంగా పేదలు, అణగారిన వర్గాలు నివసించే ప్రాంతాల్లో ఆలయాల నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించారు.రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ఆలయాల నిర్మాణానికి వచ్చిన ప్రతిపాదనలను పరిశీలించి, అర్హమైన ప్రాంతాలను గుర్తించాలని అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాలు, గిరిజన ఆవాసాలు, మత్స్యకారుల నివాస ప్రాంతాలు, బలహీన వర్గాల కాలనీల్లో ఆలయాలు నిర్మించడం ద్వారా స్థానిక ప్రజలకు ఆధ్యాత్మిక కేంద్రాలు అందుబాటులోకి వస్తాయని భావిస్తున్నారు. ఆయా ప్రాంతాల్లో ప్రజల అవసరాలు, అందుబాటులో ఉన్న స్థలాలు, నిర్మాణానికి అవసరమైన సదుపాయాలను పరిగణనలోకి తీసుకుని పనులు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమానికి సంబంధించి 28 జిల్లాల్లోని 161 నియోజకవర్గాల నుంచి మొత్తం 4,192 ఆలయాల నిర్మాణానికి ప్రతిపాదనలు అందినట్లు అధికారులు వెల్లడించారు. వాటిలో 967 ఆలయాల నిర్మాణం ఇప్పటికే పూర్తయినట్లు తెలిపారు. మిగిలిన ఆలయాల నిర్మాణానికి అవసరమైన స్థలాల గుర్తింపు, అనుమతులు, నిధుల కేటాయింపు, నిర్మాణ పనుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని నిర్ణయించారు.ఆలయాల నిర్మాణం కేవలం భవనాల ఏర్పాటుకే పరిమితం కాకుండా, స్థానిక ప్రజల ఆధ్యాత్మిక అవసరాలను తీర్చేలా ఉండాలని అధికారులు భావిస్తున్నారు. నిర్మాణాల విషయంలో నాణ్యతా ప్రమాణాలు పాటించడంతో పాటు, అందుబాటులో ఉన్న నిధులను సమర్థంగా వినియోగించాలని సూచించారు. నిర్మాణ పనుల్లో జాప్యం జరగకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు.ఈ లక్ష్యాన్ని 2028 నాటికి పూర్తి చేయాలని ప్రణాళిక రూపొందించినట్లు సమాచారం. ఆలయాల నిర్మాణానికి సంబంధించి ఇప్పటికే పూర్తయిన పనులు, కొనసాగుతున్న పనులు, ఇంకా ప్రారంభం కావాల్సిన పనుల వివరాలను సేకరించి తదుపరి కార్యాచరణ సిద్ధం చేయనున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం నెరవేరితే వివిధ ప్రాంతాల్లోని ప్రజలకు స్థానికంగానే ఆలయాలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.

సీఈసీపై జనాగ్రహం..

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహా పలువురు ప్రతిపక్ష నాయకులు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. పోలీసులు భారీగా మోహరించి ర్యాలీని అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. సుప్రీంకోర్టుకు సమీపంలో నిరసనకారులను పోలీసులు నిలువరించారు. ఎన్నికల సంఘం వ్యవహారశైలిపై సమాధానం చెప్పాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఓటర్ల హక్కుల పరిరక్షణ కోసం తమ పోరాటం కొనసాగుతుందని ప్రతిపక్ష నేతలు స్పష్టం చేశారు.

సుప్రీంకోర్టును రాజకీయ వివాదాల్లోకి లాగొద్దు

(మొదటి పేజీ తరువాయి)

వాటి వల్ల న్యాయస్థానాల విధులకు అంతరాయం కలగకూడదని పేర్కొన్నారు.ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా అక్టోబర్ 10న ఢిల్లీలో జరిగిన నిరసనల సందర్భంగా న్యాయవాదులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారనే ఆరోపణలు వచ్చాయి. ఈ వ్యవహారంపై దాఖలైన పిటిషన్ల విచారణ సందర్భంగా న్యాయవాదులు ఎదుర్కొన్న ఇబ్బందులను సీనియర్ న్యాయవాదులు ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్ స్పందిస్తూ, శాంతియుతంగా నిరసనలు తెలిపేందుకు ఎవరికీ అభ్యంతరం లేదని, అయితే కోర్టు కార్యకలాపాలకు ఆటంకం కలిగించరాదని స్పష్టం చేశారు. న్యాయవాదులు, సిబ్బంది, కక్షిదారుల స్వేచ్ఛాయుత రాకపోకలకు ఎలాంటి అడ్డంకులు ఉండకూడదని పేర్కొన్నారు. ఈ వ్యవహారానికి సంబంధించిన పిటిషన్లను తదుపరి విచారణ కోసం ధర్మాసనం మంగళవారానికి వాయిదా వేసింది.

ఎల్‌నినోపై ప్రభుత్వానికి స్పష్టమైన కార్యాచరణ ఏదీ?

(మొదటి పేజీ తరువాయి)

ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. యాసంగి పంటలు వేయవద్దని సూచిస్తే రైతులు, వ్యవసాయ కూలీల జీవనోపాధికి భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. ఉపాధి లేక ప్రజలు మళ్లీ వలసలు వెళ్లే పరిస్థితి రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.విద్యుత్ సరఫరా, సాగునీటి సమస్యలను పరిష్కరించడంతో పాటు రైతులకు అందాల్సిన పథకాలపై స్పష్టత ఇవ్వాలని హరీశ్‌రావు కోరారు. ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ రంగానికి నష్టం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, రైతులు, కూలీలకు ప్రభుత్వం భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు.

ఎన్నికల్లో ఓటమి భయంతోనే 'సర్' అమలు

(మొదటి పేజీ తరువాయి)

అత్యంత ముఖ్యమని, అర్హులైన ఓటర్ల పేర్లను జాబితా నుంచి తొలగించడం ప్రజాస్వామ్యానికి నష్టం కలిగిస్తుందని పేర్కొన్నారు. ఓటు హక్కు కోల్పోతే పేదలు తమ సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లే అవకాశాన్ని కూడా కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల సంఘం స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా పనిచేయాల్సిన రాజ్యాంగబద్ధ సంస్థ అని పేర్కొంటూ, దాని వ్యవహారశైలిపై అనుమానాలు తలెత్తితే వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. ఎన్నికల సంఘం నియామక విధానంలో ప్రధాన న్యాయమూర్తిని ఎంపిక ప్రక్రియ నుంచి తొలగించడాన్ని కూడా ఆయన ప్రస్తావించారు.భారతీయ జనతా పార్టీ మతాలు, ప్రాంతాల మధ్య విభేదాలను పెంచుతోందని రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో తమకు అనుకూలంగా లేని ఓటర్ల పేర్లను తొలగిస్తున్నారన్నది ఆయన ప్రధాన ఆరోపణ. కృత్రిమ మేధ సాయంతో భాజపాకు వ్యతిరేకంగా ఉన్నవారి ఓట్లను తొలగిస్తున్నారని కూడా ఆరోపించారు. అయితే, ఈ ఆరోపణలకు సంబంధించి ఎన్నికల సంఘం నుంచి వచ్చిన అధికారిక నిర్ధారణను ఆయన ప్రస్తావించలేదు.గతంలో కేంద్ర దర్యాప్తు సంస్థలను ఉపయోగించి రాజకీయ ప్రత్యర్థులను ఇబ్బందులకు గురిచేశారని ఆరోపించిన రేవంత్‌రెడ్డి, ఇప్పుడు ఎన్నికల సంఘాన్ని కూడా రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని, పౌరుల ఓటు హక్కును కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో అర్హులైన ఏ ఒక్కరి పేరు కూడా అన్యాయంగా తొలగిపోకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఓటు హక్కు పరిరక్షణ కోసం దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని విస్తరిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో వినిపించిన నినాదాల తరహాలోనే ఇప్పుడు 'సర్ వెనక్కి వెళ్లాలి' అనే నినాదంతో పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం నిలబెట్టేందుకు ఎన్నికల సంఘం పారదర్శకంగా వ్యవహరించాలని ఆయన కోరారు.

భారత వ్యతిరేక శక్తులన్నీ ఏకమవుతున్నాయి: కిరణ్ రిజిజు



న్యూఢిల్లీ,అక్టోబర్ 12 : కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ, ప్రజాస్వామ్య సంస్థలను లక్ష్యంగా చేసుకుంటోందని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు విమర్శించారు. భారత వ్యతిరేక శక్తులన్నీ చేతులు కలుపు తున్నాయని, దేశభక్తుల ంతా ఏకమవుతారని వ్యాఖ్యా నించారు.భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ రాజీనామా చేయాలంటూ కేరళ కాంగ్రెస్ సామాజిక మాధ్యమంలో చేసిన వ్యాఖ్యలపై రిజిజు స్పందించారు. ఢిల్లీలో ఆందోళనల నేపథ్యంలో శాంతిభద్రతలు తన పరిధిలోని అంశం కాదని ప్రధాన న్యాయమూర్తి పేర్కొన్న వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, కేరళ కాంగ్రెస్ ఆయన రాజీనామాను డిమాండ్ చేసింది. అనంతరం ఆ పోస్టును తొలగించింది.ఈ పరిణామంపై రిజిజు తీవ్రంగా స్పందిస్తూ, ఎన్నికల సంఘం తర్వాత కాంగ్రెస్ తదుపరి లక్ష్యం న్యాయవ్యవస్థేనని తాను గతంలోనే చెప్పానన్నారు. దేశంలోని రాజ్యాంగ వ్యవస్థలు, ప్రజాస్వామ్య సంస్థలను బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలతో కాంగ్రెస్, భాజపా మధ్య రాజకీయ విమర్శలు మరింత వేడెక్కాయి.

41 బార్ల అనుమతుల కోసం 2,200 దరఖాస్తులు



హైదరాబాద్,అక్టోబర్ 12 : తెలంగాణలో కొత్త బార్ల ఏర్పాటు కోసం భారీగా దరఖాస్తులు వచ్చాయి. రాష్ట్ర ఆబ్కారీ శాఖ జారీ చేసిన ప్రకటన ప్రకారం 41 బార్ల అనుమతుల కోసం సుమారు 2,200 దరఖాస్తులు అందాయి. దరఖాస్తుల స్వీకరణకు సోమవారం చివరి రోజు కావడంతో సంబంధిత కార్యాలయాల వద్ద సందడి నెలకొంది.మొత్తం 41 బార్లలో 14 హైదరాబాద్ నగర ప్రధాన ప్రాంతంలో ఉండగా, మిగిలిన 27 బార్లను ఇతర నగరపాలక సంస్థలు, పురపాలక సంఘాల పరిధిలో ఏర్పాటు చేయనున్నారు. దరఖాస్తుల స్వీకరణ సజావుగా సాగేందుకు ఆబ్కారీ కమిషనర్ కార్యాలయంతో పాటు హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి పరిధిలోని సంబంధిత కార్యాలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ఒక్కో దరఖాస్తుకు రూ.లక్ష రుసుముగా నిర్ణయించారు. కొత్త బార్ల ఏర్పాటుకు ఇంత పెద్ద సంఖ్యలో దరఖాస్తులు రావడంతో అనుమతుల కేటాయింపుపై ఆసక్తి నెలకొంది. తదుపరి దశలో దరఖాస్తులను పరిశీలించి, నిబంధనల ప్రకారం అర్హులకు అనుమతులు కేటాయించేందుకు అధికారులు చర్యలు చేపట్టనున్నారు.

మహిళలకు 50 శాతం సీట్లు కేటాయిస్తాం: కవిత

(మొదటి పేజీ తరువాయి)

సోమవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత కార్యాలయంలో బతుకమ్మ సంబురాలు జరుపుకోవడం సంతోషంగా ఉందని కవిత అన్నారు. మహిళా నాయకులతో కలిసి బతుకమ్మలు పేర్చి, పాటలు పాడారు. అనంతరం గౌరమ్మకు పూజలు చేసి బతుకమ్మ ఆడారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ ప్రతీకగా నిలుస్తుందని కవిత పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో ఈ పండుగ ద్వారా మహిళలను ఒక్కతాటిపైకి తీసుకురావడానికి కృషి చేశామని గుర్తుచేశారు. బతుకమ్మ పాటలను నేర్చుకుని భావితరాలకు అందించాలని, తెలంగాణ సంస్కృతిని ప్రపంచానికి చాటిచెప్పాలని పిలుపునిచ్చారు.

బాధితురాలికి పోగొట్టుకున్న పర్సు అప్పగింత

రూ.4 వేల నగదుతో కూడిన పర్సును తిరిగి అందజేసిన మట్వాడా పోలీసులు



వరంగల్ :వరంగల్ నారద అక్టోబర్ 12వరంగల్‌లోని ప్రసిద్ధ భద్రకాళి దేవాలయం వద్ద పోగొట్టుకున్న నగదుతో కూడిన పర్సును మట్వాడా పోలీసులు బాధితురాలికి తిరిగి అప్పగించారు. భువనగిరికి చెందిన అంకం సక్కుబాయి భద్రకాళి దేవాలయం వద్ద తన పర్సును పోగొట్టుకున్నారు. ఆ పర్సులో రూ.4 వేల నగదు ఉంది.మట్వాడా పోలీస్ స్టేషన్‌కు చెందిన మహిళా అసిస్టెంట్ సబ్ఇ న్స్పెక్టర్ (డబ్ల్యూఏఎస్ఐ) కమల బాధితురా లు అంకం సక్కుబాయికి నగదుతో కూడిన పర్సును తిరిగి అందజేశారు.పోగొట్టుకున్న నగదును తిరిగి అందజేయడంలో మట్వాడా పోలీసులు చూపిన బాధ్యతాయుతమైన చర్య అభినందనీయంగా నిలిచింది.

నూతన ఎస్సైగా శ్రావణ్ కుమార్ బాధ్యతల స్వీకరణ



నెక్కొండ అక్టోబర్ 12, నెక్కొండ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా శ్రావణ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. సోమవారం ఆయన పోలీస్ స్టేషన్‌లో విధుల్లో చేరి బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించేందుకు కృషి చేయనున్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా పోలీసులను సంప్రదించాలని, చట్టవిరుద్ధ కార్యకలాపాలపై సమాచారం ఉంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.మండలంలో శాంతియుత వాతావరణం నెలకొనేలా, ప్రజలకు పోలీస్ శాఖపై నమ్మకం పెంపొందించేలా విధులు నిర్వహించనున్నారు. నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన శ్రావణ్ కుమార్‌కు పలువురు శు భాకాంక్షలు తెలియజేశారు.

ఇందిరమ్మ ఇంటి భూమి పూజలో పాల్గొన్న మార్కెట్ చైర్మన్ హరీష్ రెడ్డి



నెక్కొండ అక్టోబర్ 12,

మండలంలోని సూరిపల్లి గ్రామానికి చెందిన బొల్లెబోయిన రాజుకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో బుధవారం నిర్వహించిన ఇంటి నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో నెక్కొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ పాల్గొన్నారు.ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సారథ్యంలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నట్లు ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. సొంతింటి కలను సాకారం చేసుకునేందుకు ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లావుద్యా తిరుమల్,రెడ్లవాడ సొసైటీ చైర్మన్ ఆవుల శ్రీనివాస్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొనిజేటి భిక్షపతి, జిల్లా కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, పట్టణ అధ్యక్షుడు ఇదునూరి సాయికృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు నేతుల సారంగం, తాళ్లపెల్లి భాస్కర్ గౌడ్, మందుల కవిరాజ్, కోటగిరి సాంబయ్య పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

సిరిసిల్ల అర్బన్, అక్టోబరు 12 : ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారుల ను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహిం చిన ప్రజావాణిలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలపై కలెక్టర్, ఇతర అధికారుల కు వినతిపత్రం అందజేసి పరిష్కరించాలని కోరారు. ఈ ప్రజావాణిలో 129 ఫిర్యాదులు వచ్చాయి. వాటిని సంబంధిత జిల్లా అధికారులకు అందించి సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రజావాణి లో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, జడ్పీ సీఈవో వెంకటమాధవరావు తదితరులు పాల్గొన్నారు. కాగా, సిరిసిల్ల ఆర్డీవో కార్యా లయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 7, వేములవాడ ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి 1 దరఖాస్తులు వచ్చాయి. వాటిని సం బంధిత అధికారులకు అందించి పరిష్కరించాలని ఆర్డీవోలు ఆదేశించారు.తంగళ్లపల్లికి ఎంపీడీవోను నియమించాలితంగళ్లపల్లి మండలంలో ఎంపీడీవో లేకపోవడంతో గ్రామాల అభివృద్ధి కుంటు పడడంతోపాటు సమస్యలు పరిష్కారం కావడం లేదని, వెంటనే రెగ్యూల్ ఎంపీడీవో ను నియమించాలని తాడూరు మాజీ సర్పంచ్ గుర్రం రాజలింగం కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందించారు.కాలనీలో సమస్యలు పరిష్కరించాలితంగళ్లపల్లి మండలం ఇందిరమ్మ కాలనీ శివారులోని కేసీఆర్‌నగర్‌లో నెలకొన్న సమస్యలను గ్రామపంచాయతీ పాలకవర్గంతోపాటు అధికారులు పట్టించుకోవడంలేదని, వెంటనే సమస్యలను పరిష్కరించాలంటూ కాలనీ మహి ళలు కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమం లో రాగుల రోజా, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

అక్షరాలా రూ.10 లక్షల ముడుపులా?

ముడుపులిస్తే సక్రమం.. ఇవ్వకుంటే కూల్చివేతలా?

కొంపల్లి సర్కిల్--56 రామ్‌రెడ్డి నగర్‌లో మళ్లీ అక్రమ షెడ్డు నిర్మాణం



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 12 (పీపుల్స్ న్యూస్) కూల్చివేతలు చేసినా ఆగని నిర్మాణం! కొంపల్లి సర్కిల్--56 పరిధిలోని రామ్‌రెడ్డి నగర్‌లో భారీ షెడ్డు నిర్మాణ వ్యవహారం వివాదాస్పదంగా మారింది. అనుమతులు లేవన్న సమాచారంతో గతంలో టౌన్ ప్లానింగ్ అధికారులు జేసీబీతో కూల్చివేతలు చేపట్టినట్లు తెలి పారు. అయితే, అదే ప్రాంతంలో తిరిగి షెడ్డు నిర్మాణం కొన సాగుతుండటంపై స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

రూ.10 లక్షల ముడుపుల ఆరోపణలు.. నిజమెంత?

టౌన్ ప్లానింగ్ అధికారులకు అక్షరాలా రూ.10 లక్షలు ముడుపులుగా అందాయనే ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి. అయితే, ఈ ఆరోపణలకు సంబంధించి స్వతంత్ర నిర్ధారణ లేదు. అయినప్పటికీ, కూల్చివేతలు జరిగిన చోటే తిరిగి నిర్మాణం కొనసాగుతుండటంతో ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలనే డిమాండ్ వినిపిస్తోంది.

ముడుపులిస్తే సక్రమమా.. ఇవ్వకుంటే అక్రమమా?

అనుమతులు లేని నిర్మాణమని గతంలో కూల్చివేతలు చేపట్టిన అధికారులు, తిరిగి నిర్మాణం జరుగుతున్నా ఎందుకు స్పందించడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. నిర్మాణం పునఃప్రారంభమైన విషయం అధికారుల దృష్టికి వెళ్లలేదా?









అనుమతులు లేకుండానే పనులు కొనసాగుతున్నాయా? రూ.10 లక్షల ముడుపుల ఆరోపణల్లో వాస్తవమెంత? అనే అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు.

ఉన్నతాధికా కొంపల్లి సర్కిల్--56 టౌన్ ప్లానింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిర్మాణానికి సంబంధించిన అనుమతుల వివరాలను వెల్లడించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ముడుపుల ఆరోపణలపై నిష్పక్షపాత విచారణ జరిపి, తప్పు చేసినట్లు తేలిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.గతంలో కూల్చిన నిర్మాణం మళ్లీ ఎలా మొదలైంది? రూ.10 లక్షల ముడుపుల ఆరోపణల్లో నిజమెంత? అధికారుల మౌనానికి కారణమేంటి? ఈ ప్రశ్నలకు సంబంధిత అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.

శివాజీ మహారాజ్ మత నాయకుడు కాదు.. ప్రజా నాయకుడు

- మహనీయుల చరిత్రను రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవద్దు
- శివాజీ వీరత్వం, పరిపాలనా దక్షత యువతకు ఆదర్శం
- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 12:

ఛత్రపతి శివాజీ మహారాజ్‌ను ఒక మతానికి పరిమితం చేయడం సరికాదని, ఆయన ఒక మత నాయకుడు కాదని, ప్రజల సంక్షేమం కోసం పాటుపడిన గొప్ప ప్రజా నాయకుడని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. సోమవారం సంగారెడ్డి బైపాస్ రోడ్డులో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు నిర్వహించిన భూమిపూజ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నా రు.ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ శివాజీ మహారాజ్ గొప్ప వీరుడిగానే కాకుండా సమర్థవంతమైన పరిపాలకుడిగా చరిత్రలో నిలిచిపోయారని కొనియాడారు. ప్రజల సంక్షేమం, రాజ్య రక్షణ, సుపరిపాలనకు ఆయన అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు. అలాంటి మహనీయుడి చరిత్రను రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరించడం తగదన్నారు.

శివాజీ చరిత్రను బీజేపీ వక్రీకరిస్తోంది

ఛత్రపతి శివాజీ మహారాజ్ చరిత్రను బీజేపీ రాజకీయ లబ్ధి కోసం మతపరమైన కోణంలో ప్రచారం చేస్తోందని జగ్గారెడ్డి ఆరోపించారు. శివాజీ పాలనలో హిందువులతో పాటు ముస్లింలు కూడా కీలక బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. దౌలత్ ఖాన్, ముల్లా హైదర్ వంటి ముస్లిం అధికారులు ఆయన పరిపాలనలో ఉన్నత స్థానాల్లో పనిచేశారని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా ప్రజల సంక్షేమమే లక్ష్యంగా శివాజీ పాలన సాగించారని అన్నారు.

రాజ్యాల మధ్య యుద్ధాలకు మతం రంగు పులమొద్దు

శివాజీ మహారాజ్ తన రాజ్య రక్షణ కోసం ఇతర పాలకులతో యుద్ధాలు చేశారే తప్ప, ముస్లిం ప్రజలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేయలేదని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు. అప్పటి రాజ్యాల మధ్య జరిగిన యుద్ధాలను మతపరమైన ఘర్షణలుగా చిత్రీకరిం చడం చరిత్రను తప్పుగా అర్థం చేసుకోవడమేనని అన్నారు. శివాజీ మహారాజ్‌ను అన్ని వర్గాల ప్రజలు గౌరవించాల్సిన గొప్ప చారిత్రక నాయకుడిగా అభివర్ణించారు.

యువతకు శివాజీ చరిత్ర ఆదర్శం

నేటి యువత ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవిత చరిత్రను అధ్యయనం చేయాలని జగ్గారెడ్డి పిలుపునిచ్చారు. ఆయన ధైర్యసా హసాలు, వీరత్వం, పరిపాలనా దక్షత, ప్రజల పట్ల నిబద్ధతను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మహనీయుల చరిత్రను రాజకీయాలకు అతీతంగా భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. శివాజీ మహారాజ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని జగ్గారెడ్డి పిలుపునిచ్చారు.


తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ ములుగు జిల్లా కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

- సమావేశానికి హాజరైన రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు
- ములుగు జిల్లా అధ్యక్షుడిగా బేతి సతీష్ యాదవ్
- జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎనగందుల కొమురయ్య









ములుగు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12(పీపుల్స్ న్యూస్)

తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టి జె ఏ) ములుగు జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా కేంద్రంలోని రాయల్ ప్లాజా లో సోమవారం జరిగింది. ఈ సమావేశానికి యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కదిరి వెంకటరమణ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం ఆర్ ఘోరి, స్టేట్ సెక్రటరీ ఖలీల్ అహ్మద్, స్టేట్ కమిటీ మెంబర్ ఆరిఫ్ ఖాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా టీజేఏ యూనియన్ బలోపేతం కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపై రాష్ట్ర నాయకత్వం కార్యవర్గ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. భవిష్యత్తులో యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన కార్యక్ర మాలపై చర్చించిన అనంతరం తెలంగాణ జర్నలిస్ట్ అసోసి



యేషన్ ములుగు జిల్లా నూతన కమిటీని సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ములుగు జిల్లా అధ్యక్షుడిగా సతీష్ యాదవ్, గౌరవ అధ్యక్షుడిగా ఎర్రం స్వామి, ప్రధాన కార్యదర్శిగా ఎనగందుల కొమురయ్య, ఉపాధ్యక్షులుగా చల్లగురుగుల రాజు, గంపల శివకుమార్, జిల్లా సంయుక్త కార్యదర్శులుగా గట్టు ప్రశాంత్, గంద్రత్ విజయాకర్, కోశాధికారిగా సంగ రంజిత్ కుమార్ ఎన్నికయ్యారు. అదేవిధంగా కార్యవర్గ సభ్యులుగా మొలుగూరి సంపత్, దొమ్మటి వెంకటేష్, కోల కోటి, కె ఆర్ శంకర్, ఎండి చాంద్ పాషా, నూక రమేష్, తాళ్లపల్లి గోపి, వలస మధు, వాసం నారాయణ, పెండెం బిక్షపతి ఎన్నికయ్యారు. కాగా ఈ నూతన కమిటీని రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో పాటు రాష్ట్ర కమిటీ మెంబర్లు శుభాకాంక్షలు తెలపడంతో పాటు వారిని అభినందించారు. అదేవిధంగా నూతనంగా ఎన్నికైన ములుగు జిల్లా కమిటీ రాష్ట్ర కమిటీని శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ములుగు జిల్లాలో తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ యూ నియన్ బలబైతం కోసం నిరంతరం శ్రమిస్తామని ఈ సం దర్భంగా నూతన కమిటీ రాష్ట్ర నాయకత్వానికి హామీ ఇవ్వడం జరిగింది.

రాష్ట్ర మాల మహానాడు కార్యదర్శి కొండ కిరణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ.

-- ప్రకాష్ నగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు, యువజన నాయకుల మధ్య సందడిగా వేడుకలు



బాలానగర్ అక్టోబర్ 13 (పీపుల్స్ న్యూస్)

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోయినపల్లి సర్కిల్ రాష్ట్ర మాల మహానాడు కార్యదర్శి, ప్రకాష్ నగర్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, దళితరత్న కొండ కిరణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాల మహానాడు ప్రతినిధులు, యువజన నాయకులు పాల్గొని కొండ కిరణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో ప్రకాష్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దర్గా కరుణాకర్ పాల్గొని కొండ కిరణ్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవిస్తూ ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నాయకులు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ సీనియర్ నాయకులు ఎరుకల సురేష్, చిన్న, నగర మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు మేకల శ్యామ్, ప్రవీణ్, యువజన కాంగ్రెస్ నాయకులు నాగరాజ్, కిషోర్, మహేష్, అశోక్ గౌడ్, భరత్ తదితరులు పాల్గొని కొండ కిరణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య ఆత్మీయ వాతావరణంలో జరిగిన ఈ వేడుకలు సందడిగా సాగాయి. జన్మదినాన్ని పురస్కరించుకొని పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

తులసి నగర్ కనకదుర్గమ్మ ఆలయం వద్ద అమ్మవారి భజన కార్యక్రమం

సనత్ నగర్, అక్టోబర్ 12 (పీపుల్స్ న్యూస్) సనత్ నగర్‌లోని తులసి నగర్ కనకదుర్గమ్మ ఆలయం వద్ద అక్టోబర్ 13వ తేదీ రాత్రి 8 గంటల నుంచి అమ్మవారి భజన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహక కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి సనత్ నగర్ ప్రాంత ప్రముఖులు, అమ్మవారి భక్తులు అధిక సంఖ్యలో హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.సర్వేజనా సుఖినోభవంతు అనే మహోన్నత ఆశయంతో, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని, అందరి శ్రేయస్సును ఆకాంక్షిస్తూ ఈ భజన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.



తవ్విన రోడ్డుపై చర్యలు తీసుకుంటాం..

-ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్ బాబు..

మంత్రి సీతక్క విజ్ఞప్తికి స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం

- ములుగు నియోజకవర్గంలో విద్యుత్ లైన్ల మార్పునకు రూ.3 కోట్ల నిధులు మంజూరు
- మంత్రి విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- ఉత్తర్వులు జారీ చేసిన విద్యుత్ శాఖ

ములుగు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12 (పీపుల్స్ న్యూస్)

ములుగు నియోజకవర్గ ప్రజల భద్రత, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని మంత్రి సీతక్క చేసిన విజ్ఞప్తికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. నివాస ప్రాంతాల మీదుగా వెళు న్న విద్యుత్ లైన్లను మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం రూ. 3 కోట్ల బడ్జెట్‌ను కేటాయించింది. ఈ మేరకు విద్యుత్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.నివాస ప్రాంతాల మీదుగా విద్యుత్ లైన్లు వెళ్లడం వల్ల స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, భద్రతాపరమైన సమస్యలను మంత్రి సీతక్క ప్రభుత్వం దృష్టికి



తీసుకెళ్లారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ప్రమాదాల ముప్పును తగ్గించేలా విద్యుత్ లైన్లను మార్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.మంత్రి సీతక్క సందర్భంగా తెలిపారు.

విజ్ఞప్తిపై ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించారు. ఈ నేపథ్యంలో ములుగు నియోజకవర్గంలో విద్యుత్ లైన్ల మార్పునకు రూ.3 కోట్ల నిధులు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ప్రజల సమస్యలను గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న మంత్రి సీతక్క చొరవతో ములుగు నియోజకవర్గ ప్రజలకు ప్రయోజనం చేకూరనుంది. విద్యుత్ లైన్ల మార్పు పను లు పూర్తయితే నివాస ప్రాంతాల్లో ప్రజలకు భద్రత పెరగడంతో పాటు, విద్యుత్ లైన్ల కారణంగా ఎదురయ్యే ఇబ్బందులు తొలగిపోనున్నాయి. సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి కృషిచేసిన మంత్రి సీతక్కకు ఈ ములుగు నియోజకవర్గ ప్రజలు ధన్యవాదాలు



ఆడపడుచుల ఐక్యతకు ప్రతీక బతుకమ్మ

:-ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్ : ప్రతినిధి శ్రవణ్ కుమార్ అక్టోబర్ 12 (పీపుల్స్ న్యూస్)

తెలంగాణ ఆడపడుచుల సంస్కృతి, సంప్రదాయాలకు ఐక్యతకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని సచివాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో అసెంబ్లీ ప్రాంగణంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని సందడి చేశారు. తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్, ఎమ్మెల్సీ సురభి వాణీ దేవితో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ఈ వేడుకల్లో పాల్గొన్నారు. పూలతో అందంగా పేర్చిన బతుకమ్మల మధ్య నిర్వహించిన సంబరాలు పండుగ వాతావరణాన్ని ప్రతిబింబించాయి. ఈ సందర్భంగా బతుకమ్మ పండుగ విశిష్టతను నాయకులు కొనియాడారు. తెలంగాణ ఆడపడుచులు భక్తిశ్రద్ధలతో జరుపుకునే బతుకమ్మ పండుగ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ మహిళలు నిర్వహించే వేడుకలు తెలంగాణ ఆత్మగౌరవాన్ని, ఐక్యతను చాటిచెబుతాయని తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణతో పాటు వాటిని భావితరాలకు అందించడంలో బతుకమ్మ పండుగ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలందరూ బతుకమ్మ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.



ఉప్పల్ : ప్రతినిధి శ్రవణ్ కుమార్ అక్టోబర్ 12 (పీపుల్స్ న్యూస్)

తవ్వి వదిలేసిన రోడ్డుతో, స్థానిక ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయం తమ దృష్టికి వచ్చిందని, తన సిబ్బందిని పంపించి వీలైనంత త్వరగా చర్యలు తీసుకుంటామని, ఎంఎంసీ ఉప్పల్ సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్ బాబు తెలిపారు. రోడ్డు తవ్విన వ్యర్థాలను త్వరలోనే తొలగిస్తామని తెలిపారు. ఈవిషయంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి:



చిట్యాల,అక్టోబర్ 12:
వరి కోతలు ప్రారంభం ఐనందున ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ప్రజా సంఘాల నాయకులు అరూరి శ్రీను, కత్తుల లింగస్వామి లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చిట్యాల మండలం చిన్న కాపర్తి గ్రామంలో అఖిల భారత రైతు సంఘం మహాసభల ప్రాముఖ్యతను తెలుపుతూ సోమవారం నాడు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ కరెంట్ కోతలతో పంటలు ఎండిపోయి,అల్లాడుతున్న రైతులను అన్ని రకాల ఆదుకోవాలని కోరారు.నల్లగొండ జిల్లా కేంద్రంలో నవంబర్ 15 వ తేదీ నుంచి జరిగే అఖిల భారత కిసాన్ సభలలో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర గురించి పోరాట రూపాలు చర్చిస్తారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు కోనేటి రాములు,రూపని ఇద్దయ్య, బొడ్డు నర్సింహా, శిరసు హన్మయ్య,రుద్రారపు పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

నీరు, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలి.

- రైతులు ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలి.
- అదనపు కలెక్టర్ రెవిన్యూ
- సి.హెచ్. మహేందర్ జి.



ములుగు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 12(పీపుల్స్ న్యూస్)
ఎల్‌నినో ప్రభావంతో ఆశించిన స్థాయిలో వర్షపాతం నమోదు కానందున రైతులు ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి.తెలిపారు.సాగునీటి లభ్యతకు అనుగుణంగా పంటలను



ఎంచుకొని, నీరు, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలని తెలిపారు.సోమవారం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు హైదరాబాదు నుంచి పలువురు ఉన్నతాధికారులతో కలిసి రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల్లోని రైతు వేదికల్లో పాల్గొన్న సంబంధిత శాఖల అధికారులు, రైతులకువీడియో కాన్ఫరెన్స్ ద్వారాఎల్‌నినో ప్రభావం, వర్షపాతం లోటు, సాగునీటి లభ్యత, ఆరుతడి పంటల సాగుపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రబీ సీజన్లో ఎట్టి పరిస్థితుల్లో రైతులు వరి సాగు చేయవద్దన్నారు. బిందు సేద్యంతో పామ్ తోటలు, కూరగాయలు వంటి స్వల్పకాలిక పంటలను సాగు చేయవచ్చన్నారు. జలసిరి కార్యక్రమంలో భాగంగా ఇంకుడు గుంతలు, నీటి కుంటలు, బోర్‌వెల్స్ రీఛార్జ్, తదితర పనులను చేపట్టి జలవనరులను కాపాడుకోవాలన్నారు. రాష్ట్రంలో అధిక మండలాల్లో వర్షపాతం తక్కువగా ఉందని, ప్రభుత్వం త్వరలోనే కరువు మండలాలను ప్రకటిస్తుందన్నారు. వచ్చే వర్షాకాలం నాటికి తాగునీటి సమస్యలు ఉత్పన్నమవ్వకుండా నీటిని పొదుపుగా వాడాలని సూచించారు. వ్యవసాయానికి విద్యుత్ సరఫరాపై సరైన ప్రణాళికతో ముందుకెళ్లాలన్నారు. భూగర్భ జల శాఖ అధికారులు ఎప్పటికప్పుడు గ్రౌండ్ లెవెల్ నివేదికలను అందజేయాలన్నారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అవసరమైన చర్యలు చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని ములుగు జిల్లాలోని 22 రైతు వేదికల్లో ప్రత్యక్ష ప్రసారం ద్వారా పలు శాఖల అధికారులు, గ్రామస్తులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ను తిలకించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలిసి హాజరయ్యారు.వీసి అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సూచనలను అనుసరించి రైతులు ఆరుతడి పంటలను సాగు చేయాలని తెలిపారు. ఎల్ నినో వంటి పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేయడం జరుగుతుందన్నారు. ఆరుతడి పంటల సాగుపై రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కలిగేందుకు విస్తృతంగా అన్ని మాధ్యమాల ద్వారా, కళాజాత బృందాలతో ప్రచార కార్యక్రమాలు కూడా నిర్వహిస్తామన్నారు. రైతులు నష్ట పోకుండా ముందస్తుగా అప్రమత్తం చేసేందుకు జిల్లా అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు కృషి చేస్తారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ వర్షాభావ పరిస్థితులు, నీటి వినియోగం, ఆరుతడి పంటల సాగుపై క్షేత్రస్థాయిలో రైతులకు మార్గనిర్దేశం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, డి ఆర్ డి ఓ రవీందర్, డి సి ఎస్ ఓ ఫైజల్ హుస్సేన్, డి ఎం డి సి ఎస్ ఓ క్రిష్ణ వేణి, డి ఎంహెచ్ ఓ గోపాలరావు, సి పి ఓ జవహర్, డిపి ఆర్ ఓ రఫిక్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు సోలిపేట సుజాత రామలింగారెడ్డి పరామర్శ.

- గాయపడిన వారిని, అనారోగ్యంతో బాధపడుతున్న వారిని, మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ నాయకురాలు.







దౌల్తాబాద్ అక్టోబర్ 12
దౌల్తాబాద్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో బాధిత కుటుంబాలను బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు సోలిపేట సుజాత రామలింగారెడ్డి పరామర్శించారు. గొడుగుపల్లి గ్రామానికి చెందిన పీఏసీఎస్ డైరెక్టర్ నల్ల ఆంజనేయులు సతీమణి ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం నుంచి కిందపడి గాయపడిన విషయం తెలుసుకున్న ఆమె బాధితురాలిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.అలాగే శౌరీపూర్ గ్రామానికి చెందిన స్టీవెన్‌కు కిడ్నీలో రాళ్ల సమస్యకు శస్త్రచికిత్స జరిగిన విషయం తెలుసుకుని ఆయనను పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ముబారస్పూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ బోటుక రామచంద్రం తండ్రి మరణించిన విషయం తెలుసుకుని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ పరామర్శ కార్యక్రమాల్లో నాయకులు రణం శ్రీనివాస్, తిరుమలాపూర్ ఉపసర్పంచ్ నాగరాజు, ముబారస్పూర్ మాజీ ఎంపిటిసి బొట్కా తిరుపతి,నాయకులు ఇమాన్యుయేల్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

12 గంటల కరెంటు కాస్తా 8 గంటలకేనా?

- రైతన్నకు విద్యుత్ షాక్.. పంట పొట్ట దశలో నీటి కష్టాలు!
- 24 గంటల సరఫరా ఏమైంది? 12 గంటల హామీ ఎక్కడ?
- రైతు మాదాసు రవి నిలదీత

ములుగు,జిల్లా,వెంకటాపూర్, అక్టోబర్ 12 (పీపుల్స్ న్యూస్ న్యూస్):
ఒకవైపు వర్షాభావ పరిస్థితులు.. మరోవైపు విద్యుత్ సరఫరాపై ఆందోళనలు.. మధ్యలో పంటను కాపాడుకునేందుకు నానా తంటాలు పడుతున్న అన్నదాత! వ్యవసాయానికి విద్యుత్ సరఫరా గంటలు తగ్గుతున్నాయన్న ఆవేదనతో వెంకటాపూర్ మండల రైతు మాదాసు రవి ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు. తొలుత 12 గంటలపాటు విద్యుత్ సరఫరా చేశారని, ప్రస్తుతం 8 గంటలకే పరిమితమవుతోందని ఆయన ఆరోపించారు. 12 గంటల నుంచి 8 గంటలకు ఎందుకు తగ్గింది? సాగునీరు అందక పంట దెబ్బతింటే రైతు పరిస్థితి ఏమిటి? అని నిలదీశారు. కరెంటు కోతలా.. రైతు ఆశల కోతలా?గతంలో వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా అందేదని, ప్రస్తుతం సాగునీటి అవసరాలకు సరిపడా విద్యుత్ అందడం లేదని రవి ఆవేదన వ్యక్తం చేశారు. బోరుబావులే ఆధారంగా సాగు చేస్తున్న రైతులకు విద్యుత్ సరఫరా వేళలు కీలకమని,



సరైన సమయంలో మోటార్లు నడవకపోతే పొలాలకు నీరందించడం కష్టమవుతుందని పేర్కొన్నారు. వర్షాలు ఆశించిన స్థాయిలో కురవని పరిస్థితుల్లో బోర్ల నీటితోనైనా పంటను కాపాడుకుందామనుకుంటే విద్యుత్ సరఫరా సమస్య మరింత ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. రైతు పంటను కాపాడుకోవాలా.. కరెంటు కోసం ఎదురుచూడాలా? అంటూ ప్రశ్నించారు.వరి పొట్ట దశలో నీటి ఎద్దడి.. రైతు పెట్టుబడి బూడిదేనా?వరి పంటకు కీలకమైన పొట్ట దశలో సాగునీరు సకాలంలో అందకపోతే పంట ఎదుగుదల, గింజల నాణ్యత, దిగుబడిపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీల కోసం వేలాది రూపాయలు ఖర్చు చేసిన రైతులకు పంటను కాపాడుకోవడమే పెద్ద సవాలుగా మారిందని రవి పేర్కొన్నారు. ఈ దశలో విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోతే సాగు ఖర్చులు పెరగడంతో పాటు దిగుబడి తగ్గే ప్రమాదం ఉందన్నారు. పంటకు నీరు అందక నష్టం జరిగితే బాధ్యత ఎవరిది? రైతు కన్నీటికి సమాధానం చెప్పేదెవరు? అని ప్రశ్నించారు.అధికారులకు రైతుల కష్టాలు కనిపించడం లేదా?వ్యవసాయాన్ని కాపాడాల్సిన సమయంలో విద్యుత్ సరఫరా వేళలపై రైతులు ఆందోళన చెందాల్సి రావడం బాధాకరమని రవి అన్నారు. క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను విద్యుత్ శాఖ అధికారులు పరిశీలించి, సరఫరా వేళలపై స్పష్టత ఇవ్వాలని కోరారు. కనీసం 12 గంటలపాటు నాణ్యమైన విద్యుత్ అందించేలా చర్యలు తీసుకోవాలి.. రైతు పంట ఎండిన తర్వాత స్పందిస్తే ప్రయోజనం ఏమిటి? అని ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను ప్రశ్నించారు.ఇప్పటికైనా,పంట చేతికొచ్చే కీలక సమయంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా విద్యుత్ సరఫరాను మెరుగుపరచాలని, సాగునీటి సమస్యకు తక్షణ పరిష్కారం చూపాలని మాదాసు రవి డిమాండ్ చేశారు.

ఫతేనగర్‌లో వైభవంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు.

-- శ్రీ కన్యాకుమారీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

బాలానగర్ అక్టోబర్ 13 (పీపుల్స్ న్యూస్)
ఫతేనగర్‌లోని శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గాదేవి, శీతలాదేవి, కాళికాదేవి ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు అమ్మవారు శ్రీ కన్యాకుమారీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. వివిధ పుష్పాలతో, సంప్రదాయ అలంకరణలతో అమ్మవారిని అందంగా అలంకరించడంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. అమ్మవారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొని భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. ఉత్సవాల సందర్భంగా ఆలయంలో ఉదయం నుంచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అమ్మవారికి పంచామృతాలతో విశేష అభిషేకం నిర్వహించి, అనంతరం ప్రత్యేక పూజలు, అర్చనలు జరిపించారు. భక్తుల భాగస్వామ్యంతో సామూహిక కుంకుమార్చ ననను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అలాగే లోకకల్యాణం, సకల జనుల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు



కలగాలని ఆకాంక్షిస్తూ దుర్గా హోమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. హోమాగ్ని మధ్య వేదమంత్రాల పఠనం, పూజారుల మంత్రోచ్ఛారణలతో ఆలయ ప్రాంగణం భక్తిమయంగా మారింది. మహిళల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన పసుపు, కుంకుమ కార్యక్రమం ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సుమంగళులు అమ్మవారిని దర్శించుకుని పసుపు, కుంకుమ సమర్పించి పూజలు చేశారు. అనంతరం అమ్మవారి ఆశీస్సులకు ప్రతీకగా గాజులను ప్రసాదంగా పంపిణీ చేశారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి భావంతో అమ్మవారిని కొలిచారు. అదేవిధంగా అమ్మవారి కృపాకటాక్షాలు సమస్త ప్రజలపై ఉండాలని ఆకాంక్షిస్తూ సామూహిక లలితా సహస్రనామ పారాయణాన్ని నిర్వహించారు. భక్తులు ఏకాగ్రతతో అమ్మవారి నామాలను స్మరిస్తూ పారాయణంలో పాల్గొన్నారు. ఆలయంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పూజా కార్యక్రమా లను క్రమబద్ధంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలన్నీ ఆలయ పూజారి దొరబాల కాశీనాథ్ శర్మ పర్యవేక్షణలో, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సంప్రదాయబద్ధంగా, శాస్త్రోక్తంగా జరిగాయి. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయానికి తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరికీ సుఖశాంతులు, సిరిసంపదలు, ఆయురారోగ్యాలు కలగాలని భక్తులు ప్రార్థించారు. భక్తుల జయజయధ్వానాలు, వేదమంత్రాల నడుమ ఫతేనగర్ ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచుతున్నాయి.

"Genజీ అంటే బీజేపీకి భయమా?"

:- యువత హక్కుల కోసం పోరాటం ఆగదు
:-పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ



ప్రతినిధి, రామగుండం,అక్టోబర్ 12:- ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద యువత ఓటు హక్కుల పరిరక్షణ కోసం ప్రతిపక్ష పార్టీలు చేపట్టిన పోరాటానికి మద్దతు తెలిపిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ. రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 19, 21, 22 కల్పించిన హక్కుల ప్రకారం శాంతియుత నిరసన ప్రతి పౌరుడి హక్కు అని స్పష్టం చేశారు.దాదాపు 40 వేల మంది పోలీసులతో విద్యార్థులు,యువతపై అణచివేతకు పాల్పడటం దారుణం అని విమర్శించారు. ఫస్ట్ టైమ్ ఓటర్ల ఓట్ల తొలగింపుపై ఆందోళన వ్యక్తం చేస్తూ,సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు."రాహుల్ గాంధీ నాయకత్వంలో యువత హక్కుల కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిరంతరం పోరాడతాం" అని ఎంపీ వంశీకృష్ణ స్పష్టం చేశారు.

బర్దిపూర్‌లో నవరాత్రి సందడి..

అక్టోబర్ 12 (ఝరాసంగం):
దసరా నవరాత్రి ఉత్సవాలతో సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దిపూర్ గ్రామం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. గ్రామంలోని శ్రీ భవానీ దేవాలయం వద్ద ప్రత్యేక మండపంలో అమ్మవారిని ప్రతిష్ఠించి పూజలు నిర్వహిస్తున్నారు. మంగళవారం విదియ సందర్భంగా అమ్మవారు శ్రీ గాయత్రీదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు.తొమ్మిది రోజులపాటు అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి ప్రత్యేక పూజలు



నిర్వహించనున్నారు. ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొంటున్నారు. సుమారు 100 మంది యువతీ యువకులు భవాని దీక్ష చేపట్టి, నియమనిష్ఠలతో తొమ్మిది రోజులపాటు పూజలు చేయడం విశేషంగా నిలుస్తోంది. భక్తి, ఆధ్యాత్మికతతో యువత ముందుకు సాగుతూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

ప్రజల కన్నీళ్లు తుడిచే అవకాశం పోలీసులకే ఉంది

- నైతిక విలువలతో ప్రజలకు సేవలందించాలి.. డీజీపీ సీవీ ఆనంద్
- 112 మంది డీఎస్పీల పాసింగ్ అవుట్ పరేడ్
- నాయకత్వం, నిష్పాక్షికత, సాంకేతిక పరిజ్ఞానంపై దిశానిర్దేశం









హైదరాబాద్, క్రైమ్ బ్యూరో అక్టోబర్ 12 (పీపుల్స్ న్యూస్)

ప్రజల కన్నీళ్లు తుడిచి, ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచే అరుదైన అవకాశం పోలీసు శాఖలో పనిచేసే అధికారులకు మాత్రమే ఉంటుందని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ అన్నారు. పోలీసు యూనిఫాం ధరించడం గొప్ప అదృష్టమని, ప్రజలకు న్యాయం చేయడం, వారి ప్రాణాలను కాపాడటం ప్రతి పోలీసు అధికారి ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు. కుల, మత, రాజకీయ రాగద్వేషాలకు అతీతంగా నిజాయతీతో విధులు నిర్వహించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ పోలీసు అకాడమీలో శిక్షణ పూర్తి చేసుకున్న 112 మంది డీఎస్పీల పాసింగ్ అవుట్ పరేడ్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

తెలంగాణలో నాలుగు కోట్ల జనాభాలో సుమారు 90 వేల మందికే పోలీసు యూనిఫాం ధరించే అవకాశం లభిస్తోందని, ఇది కేవలం 0.3 శాతం మాత్రమేనని డీజీపీ వివరించారు. ప్రతిరోజూ కనీసం 50 మంది బాధితుల కన్నీళ్లు తుడిచే అవకాశం పోలీసులకు ఉంటుందని పేర్కొన్నారు. 2014 తర్వాత పూర్తిస్థాయి శిక్షణను ముగించుకుని విధుల్లోకి అడుగుపెడుతున్న తొలి డీఎస్పీ బ్యాచ్ కావడంతో ఈ కార్యక్రమానికి ప్రత్యేకత ఉందన్నారు. 44 వారాలపాటు చట్టాలు, దర్యాప్తు విధానాలు, శారీరక దారుఢ్యం, క్రీడలు, క్షేత్రస్థాయి నైపుణ్యాల్లో శిక్షణ పొందిన అధికారులను అభినందించారు.











30 ఏళ్ల వృత్తి జీవితానికి ప్రమాణమే పునాది.

పాసింగ్ అవుట్ పరేడ్‌లో చేసిన ప్రమాణాన్ని అధికారులు తమ 30 నుంచి 35 ఏళ్ల వృత్తి జీవితమంతా గుర్తుంచుకోవాలని డీజీపీ సూచించారు. రాజ్యాంగంపై నిబద్ధతతో, నిష్పాక్షికంగా ప్రజలకు సేవలందించాలనే సంకల్పాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ విస్మరించరాదన్నారు. అకాడమీలో శిక్షణ అనంతరం మరో 46 వారాలపాటు క్షేత్రస్థాయి శిక్షణ ఉంటుందని, ఈ దశలోనూ క్రమశిక్షణ, నిజాయతీ, అంకితభావంతో పనిచేయాలని సూచించారు.

నాయకత్వ లక్షణాలే విజయానికి మార్గం.

ధైర్యం, దార్శనికత, నైతిక విలువలు, నిష్పాక్షికత, బృంద స్ఫూర్తి, సంభాషణ నైపుణ్యాలు, కష్టపడే తత్వం, సాంకేతిక పరిజ్ఞానం, నూతన ఆలోచనలు, వినయం వంటి పది లక్షణాలను ప్రతి పోలీసు అధికారి అలవర్చుకోవాలని సీవీ ఆనంద్ సూచించారు. నాయకులుగా ఎంపికైన అధికారులు తమ పనితీరు ద్వారా నాయకత్వ సామర్థ్యాన్ని నిరూపించుకోవాలన్నారు. విధుల నిర్వహణలో వ్యక్తిగత ప్రయోజనాలకు తావివ్వకుండా నైతిక విలువలకు కట్టుబడి ఉండాలని స్పష్టం చేశారు.

మారుతున్న నేరాలకు అనుగుణంగా పోలీసింగ్.

గతంలో నక్సలిజం పోలీసు శాఖకు ప్రధాన సవాలుగా ఉండేదని, ప్రస్తుతం సైబర్ నేరాలు, వ్యవస్థీకృత నేరాలు, ఆర్థిక మోసాలు, రోడ్డు ప్రమాదాలు వంటి కొత్త సవాళ్లు ఎదురవుతున్నాయని డీజీపీ తెలిపారు. మారుతున్న నేరాల తీరుకు అనుగుణంగా పోలీసింగ్ విధానాల్లోనూ మార్పులు అవసరమన్నారు. గ్రేహౌండ్స్ తదితర విభాగాల పునర్వ్యవస్థీకరణతోపాటు ఈగల్ ఫోర్స్, సైబర్ సెక్యూరిటీ బ్యూరో, టీజీ ఫస్ట్, టీజీ స్పార్క్ వంటి విభాగాలను బలోపేతం చేస్తున్నట్లు వివరించారు. క్షేత్రస్థాయిలో పనిచేసే అధికారులు సైతం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని కొత్త తరహా నేరాలను సమర్థంగా ఎదుర్కోవాలని సూచించారు.

ఫిట్‌నెస్, చురుకుదనం తప్పనిసరి.

పోలీసు ఉద్యోగంలో శారీరక దారుఢ్యం, చురుకుదనం, వృత్తిపరమైన నైపుణ్యాలు ఎంతో ముఖ్యమని డీజీపీ పేర్కొన్నారు. యూనిఫాం ధరించిన తొలిరోజు ఉన్న ఉత్సాహం, క్రమశిక్షణ, శారీరక దారుఢ్యం ఉద్యోగ విరమణ వరకు కొనసాగాలని ఆకాంక్షించారు. పోలీసు అధికారుల బెల్టుపై ఉన్న రంధ్రం 30 ఏళ్ల సర్వీసు పూర్తయ్యే వరకు మారకుండా ఉండాలన్న వ్యాఖ్యతో ఫిట్‌నెస్ ప్రాధాన్యాన్ని గుర్తుచేశారు. ప్రజలకు మెరుగైన సేవలందిస్తూ సమర్థులైన నాయకులుగా ఎదగాలని డీఎస్పీలకు పిలుపునిచ్చారు.

112 మంది డీఎస్పీలతో ప్రత్యేక బ్యాచ్.

తెలంగాణ పోలీసు అకాడమీ డైరెక్టర్ అభిలాష్ బిస్త్ మాట్లాడుతూ, ప్రజల అత్యవసర సేవల కోసం అందుబాటులో ఉన్న 112 నంబర్‌కు అనుగుణంగా 112 మంది డీఎస్పీలు ప్రజాసేవలోకి అడుగుపెట్టడం విశేషమన్నారు. ఈ బ్యాచ్‌లో 74 మంది పురుషులు, 38 మంది మహిళలు ఉన్నట్లు తెలిపారు. మల్టీజోన్-1 నుంచి 51 మంది, మల్టీజోన్-2 నుంచి 61 మంది ఎంపికయ్యారని వివరించారు.విద్యార్హతల పరంగా 79 మంది డిగ్రీ, 31 మంది పీజీ పూర్తి చేయగా, మరో ఇద్దరు వైద్య విద్యలో ఎంబీబీఎస్, బీడీఎస్ పట్టాలు పొందినవారన్నారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వంలో పనిచేసినవారు 45 మంది, కేంద్ర ప్రభుత్వంలో పనిచేసినవారు 12 మంది ఉండగా, 55 మంది కొత్తగా ఉద్యోగ జీవితంలోకి అడుగుపెడుతున్నారని తెలిపారు. గతంలో పోలీసు శాఖలో ఎస్సైలుగా పనిచేసిన నలుగురు డీఎస్పీలుగా ఎంపిక య్యారని చెప్పారు.శిక్షణ సమయంలోనే జి. సృజన యూపీఎస్సీ పరీక్షల్లో 55వ ర్యాంకు, డి. ప్రవీణ్‌కుమార్ 795వ ర్యాంకు సాధించడం అభినందనీయమన్నారు. ఆరు వారాల ప్రాథమిక శిక్షణతోపాటు చట్టాలు, దర్యాప్తు, సైబర్ నేరాలు, నాయకత్వం, క్షేత్రస్థాయి విధులపై సమగ్ర శిక్షణ అందించినట్లు వివరించారు.

నేహా అగర్వాల్‌కు సీఎం రివాల్వర్.

శిక్షణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన నేహా అగర్వాల్ ముఖ్యమంత్రి రివాల్వర్‌తోపాటు పలు పురస్కారాలను అందుకున్నారు. ఉత్తమ ఆల్‌రౌండ్ ప్రతిభకు సీఎం రివాల్వర్, రాజా బహదూర్ వెంకట రామారెడ్డి బంగారు పతకం, కోన రామచంద్రారెడ్డి స్మారక బంగారు పతకం, ఇండోర్ అంశాల్లో ప్రతిభకు హోంమంత్రి బేటన్ లభించాయి. రాజా బహదూర్ వెంకట రామారెడ్డి బంగారు పతకంతోపాటు రూ.5,000 నగదు బహుమతిని కూడా అందుకున్నారు.ఇతర విభాగాల్లో ఎల్. శ్రీకాంత్ ఔట్‌డోర్ అంశాల్లో డీజీపీ ట్రోఫీ, టి. జాకబ్ అభిషేక్ ఫైరింగ్‌లో ఉత్తమ పురస్కారం సాధించారు. ఫోరెన్సిక్ సైన్స్‌లో డి. చందన, క్రిమినాలజీలో చి. ఆది శేషు రెడ్డి పతకాలు పొందగా, దర్యాప్తులో ఉత్తమ ప్రతిభకు ఆర్. సాయి కిరణ్ రెడ్డి డైరెక్టర్ పతకాన్ని అందుకున్నారు.

చట్టాల నుంచి సైబర్ నేరాల దర్యాప్తు వరకు శిక్షణ.

44 వారాల శిక్షణలో భాగంగా భారతీయ న్యాయ సంహిత, భారతీయ సాక్ష్య అధినియం, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, మానవ హక్కులు, నేరశాస్త్రం, ఫోరెన్సిక్ సైన్స్, నాయకత్వం, నేరాల నివారణ వంటి అంశాలను బోధించారు. శారీరక, ఆస్తి సంబంధ, సైబర్ నేరాలు, ఆర్థిక మోసాల దర్యాప్తుపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు.ఔట్‌డోర్ శిక్షణలో శారీరక వ్యాయామాలు, పరేడ్, ఆయుధ వినియోగం, కాల్పులు, మ్యాప్ రీడింగ్, వ్యూహాత్మక విధానాలు, వీఐపీ భద్రత, పేలుడు పదార్థాల నిర్వహణ, ప్రథమ చికిత్స, విపత్తుల నిర్వహణ, అగ్నిమాపక చర్యలు, వాహనాల నడపడం వంటి అంశాల్లో నైపుణ్యాలు కల్పించారు. మేడారం జాతర, వినాయక చవితి వంటి ప్రధాన కార్యక్రమాల్లో విధులు నిర్వహించే అవకాశం కల్పించి క్షేత్రస్థాయి అనుభవాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో సీనియర్, రిటైర్డ్ పోలీసు అధికారులు, అకాడమీ సిబ్బంది, శిక్షణ పూర్తి చేసుకున్న డీఎస్పీల కుటుంబ సభ్యులు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.


విదేశీ వైద్య విద్యార్థుల భృతి పోరాటానికి విద్యార్థి సంఘం మద్దతు

- 9 నెలల భృతిని వెంటనే చెల్లించాలి..
- విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి అక్బర్ డిమాండ్...



వికారాబాద్, అక్టోబర్ 13 : ప్రభుత్వ వైద్యశాల వద్ద విదేశీ వైద్య విద్యార్థులు చేస్తున్న నిరసనకు మద్దతుగా విద్యార్థి సంఘం నాయకులు పాల్గొంటారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి అక్బర్ మాట్లాడుతూ, వివిధ దేశాల్లో వైద్య విద్య పూర్తి చేసుకుని ఇక్కడ ప్రభుత్వ వైద్యశాలలో శిక్షణ పొందుతున్న వైద్యులకు ప్రభుత్వం ఇవ్వాల్సిన భృతిని గత తొమ్మిది నెలలుగా ఇవ్వడం లేదని తెలిపారు. ?గతంలో ఐదు వేల రూపాయలుగా ఉన్న భృతిని, ప్రభుత్వం జీఓ సంఖ్య 90 ద్వారా నెలకు 29,792 రూపాయలకు పెంచింది. కానీ గత తొమ్మిది నెలలుగా ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వని పరిస్థితి నెలకొంది. దీనివల్ల వారు డబ్బులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చదువు పూర్తి చేసుకుని పనిచేస్తున్నప్పటికీ, తమ రోజువారీ ఖర్చుల కోసం ఇంకా తల్లిదండ్రులపైనే ఆధారపడాల్సి వస్తోందని వైద్యులు ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే వారికి రావాల్సిన బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విదేశీ వైద్యులు రామకృష్ణ, సాయికుమార్, కుందన మరియు విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తేజ, నాయకులు దీపక్, పాండు, సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

చేర్యాల మున్సిపాలిటీ 11వ, 8వ వార్డు కమిటీ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నిక.



చేర్యాల సెప్టెంబర్12 జనగామ నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి పిలుపుమేరకు చేర్యాల మున్సిపాలిటీ 12 వార్డులు అందులో 8మరియు 11 వార్డ్ లో ఎన్నికలు నిర్ణయించడం జరిగింది. 11వ వార్డు అధ్యక్షులు పచ్చిమట్ల సత్యనారాయణ గౌడ్ మరియు ఎనిమిదవ వార్డు సునీల్ కుమార్ అధ్యక్షులుగా ఏకగ్రీవ ఎన్నికయ్యారు. సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ఆగం రెడ్డి చేర్యాల టౌన్ ప్రెసిడెంట్ దాసర శ్రీకాంత్ గుసక వసంతి 11వ వార్డ్ ఇంచార్జ్ తదితరులు ఎన్నికలు నిర్వహించడం జరిగింది. రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని వారు కొనియాడారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మండల అధ్యక్షులు మంజ మల్లేశం. సీనియర్ నాయకులు ఆడ చంద్రయ. మార్కెట్ కమిటీ డైరెక్టర్ పచ్చిమట్ల వెంకటయ్య మాజీ ఎంపీటీసీ కొమ్ము నర్సింగరావు. గుస్క శీను. కాటం శీను. ముస్తాల యాదగిరి మెరుగు కృష్ణ ఎర్రగుంట ప్రభాకర్ బుట్టి బిక్షపతి. సుద్దాల లక్ష్మణ్. పాల్గొన్నారు.

ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న సబ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ రెడ్డి

వలిగొండ అక్టోబర్ 12 మారగోని శ్రీనివాస్ గౌడ్

గత నెల 21, 29 తేదీలలో వలిగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన డీజిల్ దొంగతనం కేసులను చాకచక్యంగా ఛేదించినందుకు వలిగొండ ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డిని యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అభినందించారు. తెలివిగా, అతి తక్కువ సమయంలోనే పట్టుకుని దర్యాప్తును పూర్తి చేసినందుకు గాను సోమవారం ఆకాంక్ష్ యాదవ్ చేతుల మీదుగా ఆయనకు ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ, ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి కృషి,నిబద్ధత అభినందనీయమని, ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా నేరాల నియంత్రణకు కృషి చేయాలని కోరారు.పోలీసు శాఖలో ఇలాంటి చురుకైన అధికారులు ఉండటం వల్ల ప్రజల్లో భద్రతా భావం పెరుగుతుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

చిట్యాల పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఐజీ షాహనవాజ్ ఖాసిం:

చిట్యాల, అక్టోబర్ 12

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టడంతో పాటు నేరాల నియంత్రణపై నిరంతరం నిఘా ఉంచాలని యాదాద్రి జోన్ ఐజీ షాహనవాజ్ ఖాసిం పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం నల్లగొండ జిల్లా చిట్యాల పోలీస్ స్టేషన్‌ను ఆయన తనిఖీ చేసి, కేసుల దర్యాప్తు పురోగతి, స్టేషన్ రికార్డులు, శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు.ఈ సందర్భంగా ఐజీ మాట్లాడుతూ జాతీయ రహదారిపై తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి, వాటి నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై ప్రత్యేక నిఘా పెట్టాలని ఆదేశించారు.హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగంపై వాహనదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు.మహిళలు, బాలల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, పోక్సో కేసుల్లో వేగవంతమైన, నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని సూచించారు. దొంగతనాల నివారణకు రాత్రి పెట్రోలింగ్‌ను ముమ్మరం చేయడంతో పాటు సీసీ కెమెరాల వినియోగాన్ని పెంచాలని, పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించి నేరస్తులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరిస్తూ, వారి సమస్యలను చట్టప్రకారం పరిష్కరించాలని తెలిపారు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ ఐజీ సూచనల మేరకు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచి, ప్రజల భద్రతకు అవసరమైన చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ఈ తనిఖీలో నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, చిట్యాల సీఐ సురేష్, ఎస్ఐ వెంకట్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపీ నిధులతో సి.సి రోడ్డు పనులు ప్రారంభం.



దోమ, అక్టోబర్ 13 (తెలంగాణ డైలి న్యూస్):
చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి ఎంపీ నిధులతో వికారాబాద్ జిల్లా దోమ మండలం దాదాపూర్ గ్రామంలో సోమవారం సి.సి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. బిజెపి మండల అధ్యక్షుడు బొంగు మల్లేశం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ?ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు బొంగు మల్లేష్ మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధికి ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. సి.సి రోడ్డు నిర్మాణంతో దాదాపూర్ గ్రామ ప్రజల రవాణా కష్టాలు తీరుతాయని, రాబోయే రోజుల్లో కూడా ఎంపీ నిధులతో గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని ఆయన పేర్కొన్నారు. ?ఈ కార్యక్రమంలో దాదాపూర్ గ్రామ సర్పంచ్ కృష్ణవేణి (కృష్ణ), పంచాయతీ కార్యదర్శి మొగులయ్య, దాదాపూర్ బిజెపి కార్యకర్తలు వెంకటేష్ గౌడ్, దస్తగిరి, మందలి నరసింహులు, గ్రామ ఉపసర్పంచ్ సంతోష్, వార్డు సభ్యులు కాశయ్య, బోయ అనంతయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

భరత్ నగర్ కాలనీలో వైభవంగా బతుకమ్మ సంబరాలు

- పోచమ్మ ఆలయ ప్రాంగణంలో సంప్రదాయబద్ధంగా వేడుకలు.. పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళలు .....
- భరత్ నగర్ సంక్షేమ సంఘం, ఆలయం పంపి చైర్మన్ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు....



బాలానగర్ అక్టోబర్ 13 (పీపుల్స్ న్యూస్)
తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సంబరాలు ఫతేనగర్ డివిజన్ భరత్ నగర్ కాలనీలో అంబరాన్నంటాయి. భరత్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం, ఆలయ కమిటీ చైర్మన్, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ పోచమ్మ ఆలయ ప్రాంగణంలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ పి. నాగిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో కాలనీలోని మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని, రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మల చుట్టూ చేరి సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ప్రేమకు, పూల పండుగ వైభవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలు కాలనీలో పండుగ వాతావరణాన్ని నింపాయి. మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, బతుకమ్మలను వివిధ రకాల పూలతో అలంకరించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. పాటలు, ఆటలు, కోలాటాలతో వేడుకలకు మరింత శోభ చేకూర్చారు. మహిళలంతా ఒకచోట చేరి ఆనందోత్సాహాల మధ్య బతుకమ్మ సంబరాల్లో పాల్గొనడంతో ఆలయ ప్రాంగణం సందడిగా మారింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బాలానగర్ విభాగం సహాయ పోలీసు కమిషనర్ పి. నరేష్ రెడ్డి, కూకట్‌పల్లి పోలీసు స్టేషన్ అధికారి స్వామి గౌడ్ హాజరయ్యారు. వారు బతుకమ్మ వేడుకల్లో పాల్గొని మహిళలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే ఇలాంటి పండుగలను సమష్టిగా నిర్వహించడం ద్వారా సమాజంలో ఐక్యత, సోదరభావం మరింత బలపడతాయని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. ఈ వేడుకల్లో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు నాగేశ్వర్ రావు, మూర్తి, భిక్షపతి గౌడ్, బాబు, నరేష్ కుమార్, మధు, వెంకటేష్ యాదవ్, శారద, విజయ్ కుమార్, అర్చన, దీప, బుచ్చిబాబు, డేవిడ్, అశోక్, రాజు, ఉమ, వెంకటేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. కాలనీ సంక్షేమ సంఘం, ఆలయ కమిటీ సభ్యుల సమన్వయంతో నిర్వహించిన ఈ ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు మహిళల్లో ఆనందాన్ని నింపడంతో పాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు దోహదపడ్డాయి. మహిళల ఉత్సాహభరిత భాగస్వామ్యంతో భరత్ నగర్ కాలనీలో బతుకమ్మ పండుగ సందడి వెల్లివిరిసింది.

గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో సరైన వ్యక్తులకు పట్టం కట్టాలి.

- బీఆర్ఎస్ సీనియర్ నేత పోమాల అనంతయ్య



కుల్కచర్ల, అక్టోబర్ 13 (తెలంగాణ డైలి న్యూస్):
రాబోయే పట్టభద్రుల ((గ్రాడ్యుయేట్) ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని, ఎన్నికల్లో మంచి వ్యక్తులకు పట్టం కట్టాలని కుల్కచర్ల మండలం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ముజాహిద్ పూర్ గ్రామానికి చెందిన పోమాల అనంతయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో చదువుకున్న పట్టభద్రుల ఓటు ఎంతో కీలకమైనదని తెలిపారు. విద్యావంతులు, యువత సామాజిక బాధ్యతతో ఆలోచించి తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలన్నారు. శాసనమండలిలో పట్టభద్రుల, నిరుద్యోగుల గొంతుకగా నిలిచే సరైన అభ్యర్థులను ఎన్నుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా, మంచి వ్యక్తిత్వం, నిజాయితీ, ప్రజాసేవే పరమావధిగా పనిచేసే నాయకులను గెలిపించుకోవాలని సూచించారు. కుల్కచర్ల మండల పరిధిలోని ప్రతి గ్రామంలో ఉన్న గ్రాడ్యుయేట్లు వెంటనే తమ పేర్లను ఓటర్ల జాబితాలో నమోదు చేయించుకొని, పోలింగ్ రోజున రికార్డు స్థాయిలో ఓటింగ్ శాతాన్ని పెంచాలని ఆయన కోరారు.

ఎన్ఐఈపీఐడీలో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం

రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత: ఏసీపీ శంకర్ రాజు









మల్కాజిగిరి కమిషనరేట్, క్రైమ్ బ్యూరో అక్టోబర్ 12 (పీపుల్స్ న్యూస్)
రహదారి ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని తిరుమలగిరి ట్రాఫిక్ ఏసీపీ జి. శంకర్ రాజు సూచించారు. మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి ఆదేశాల మేరకు, ట్రాఫిక్ డీసీపీ కె. రాహుల్ రెడ్డి పర్యవేక్షణలో సోమవారం బోయిన్‌పల్లిలోని జాతీయ మేధో వైకల్యం గల వ్యక్తుల సాధికారత సంస్థ (ఎన్ఐఈపీఐడీ)లో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సుమారు 200 మంది విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. రహదారిని సురక్షితంగా దాటే విధానం, పాదచారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ట్రాఫిక్ సిగ్నళ్ల ప్రాముఖ్యత, రహదారి నిబంధనల అమలుపై ఏసీపీ శంకర్ రాజు వివరించారు. విద్యార్థులు తమ కుటుంబ సభ్యులు, స్నేహితులకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ క్రమశిక్షణ పాటిస్తే ప్రమాదాలను నివారించి విలువైన ప్రాణాలను కాపాడవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమ లో తిరుమలగిరి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ ఐ.వి. రమణయ్య, ఎస్ఐ వి. దామోదర్ పాల్గొన్నారు. సంస్థ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ శ్రవణ్ రెడ్డి, అధ్యాపకులు శ్రీనివాసులు, డాక్టర్ యతేంద్ర కుమార్, డాక్టర్ అంబాడి, హిమాంశు వర్మ, రాజేందర్ తదితరులు హాజరయ్యారు.ట్రాఫిక్ పోలీసుల మార్గదర్శకత్వాన్ని సంస్థ ప్రతినిధులు అభినందించారు. రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

కట్టపై ముళ్లకంప రాకపోగాలకు తీవ్ర ఇబ్బందులు



నవాబుపేట,అక్టోబర్ 13 (తెలంగాణ డైలి న్యూస్) :
మహబూబ్ నగర్ నవాబుపేట మండల పరిధిలోని కొల్లూరు గ్రామంలో ఉన్న పెద్ద చెరువు కట్ట పరిస్థితి రోజురోజుకూ చాలా అధ్వానంగా తయారవుతోంది. అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడంతో కట్టకు ఇరువైపులా ముళ్లకంపలు, పెద్ద పెద్ద తుప్పలు విపరీతంగా పెరిగిపోయాయి. దాంతో అసలు రోడ్డు ఎక్కడుందో కూడా తెలియని పరిస్థితి నెలకొంది. ?ఈ చెరువు కట్ట మార్గం నుంచే ప్రతిరోజూ గ్రామానికి చెందిన రైతులు తమ పొలాలకు వెళ్తుంటారు. అలాగే పాఠశాలకు వెళ్లే చిన్న పిల్లలు, ద్విచక్ర వాహనదారులు, పాదచారులు నిత్యం ఈ దారిలోనే ప్రయాణిస్తుంటారు. కట్టకు ఇరువైపులా పెరిగిన ముళ్ల పొదలు రోడ్డు మీదికి రావడం వల్ల ఎదురుగా ఏ వాహనం వస్తుందో కనిపించక నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇక రాత్రి వేళల్లో ఈ దారిలో నడవాలంటేనే ప్రజలు తీవ్ర భయాందోళన చెందుతున్నారు. ముళ్ల తుప్పల నుంచి ఎప్పుడు పాములు, తేళ్లు బయటకు వస్తాయో తెలియక వణికిపోతున్నారు.

– చెరువులో పెరిగిన పనికిమాలిన చెట్లు...

కేవలం చెరువు కట్ట మీదే కాకుండా, పెద్ద చెరువు లోపల కూడా విపరీతంగా పనికిమాలిన చెట్లు, తుమ్మ చెట్లు గుబురుగా పెరిగిపోయాయి. దీనివల్ల వర్షాలు పడినప్పుడు చెరువులో నీరు నిల్వ ఉండే సామర్థ్యం బాగా తగ్గిపోతోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై గ్రామ ప్రజలు పంచాయతీ, నీటిపారుదల, ఉపాధి హామీ అధికారులను వేడుకుంటున్నారు. తక్షణమే స్పందించి కట్టపై ఉన్న ముళ్లకంపను తొలగించి రోడ్డును బాగు చేయాలని కోరుతున్నారు. అలాగే చెరువులో ఉన్న పనికిమాలిన చెట్లను ఉపాధి హామీ కూలీల ద్వారా తొలగిస్తే ఒకవైపు చెరువు బాగుపడుతుంది, ఇంకోవైపు గ్రామంలోని పేద కూలీలకు పని దొరుకుతుందని విజ్ఞప్తి చేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

రూ.20 లక్షల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన మండల సర్వేయర్, తహసీల్దార్

- రూ.30 లక్షలు డిమాండ్.. చివరకు రూ.20 లక్షలకు బేరం
- హెచ్ఎండీఏ పరిధిలో భూమి సర్వే, జాయింట్ ఇన్‌స్పెక్షన్ నివేదిక కోసం లంచం





హైదరాబాద్, క్రైమ్ బ్యూరో అక్టోబర్ 12 (పీపుల్స్ న్యూస్)
అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) వలకు అబ్దుల్లాపూర్‌మెట్ మండల సర్వేయర్ బతుక శ్రీనివాసులు, తహసీల్దార్ బి. సుదర్శన్ రెడ్డి చిక్కారు. భూమి సర్వే నిర్వహించి, హెచ్ఎండీఏ మార్గదర్శకాల ప్రకారం జాయింట్ ఇన్‌స్పెక్షన్ నివేదిక జారీ చేసేందుకు రూ.20 లక్షలు లంచం తీసుకున్న కేసులో ఇద్దరు అధికారులను ఏసీబీ అరెస్టు చేసినట్లు వెల్లడించింది.ఏసీబీ విడుదల చేసిన పత్రికా ప్రకటన ప్రకారం.. ఫిర్యాదుదారుడి నుంచి రూ.30 లక్షలు లంచం డిమాండ్ చేసిన అధికారులు, అనంతరం ఆ మొత్తాన్ని రూ.20 లక్షలకు తగ్గించినట్లు పేర్కొంది. తహసీల్దార్ సూచనల మేరకు మండల సర్వేయర్ లంచం స్వీకరిస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. సర్వేయర్ వద్ద నుంచి లంచం మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నామని, రసాయన పరీక్షలో ఆయన చేతివేళ్లు సానుకూల ఫలితాలు ఇచ్చాయని ఏసీబీ తెలిపింది.ప్రభుత్వ విధులను అక్రమంగా, నిజాయితీకి విరుద్ధంగా నిర్వహించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇద్దరు అధికారులను అరెస్టు చేసి, హైదరాబాద్‌లోని నాంపల్లిలో గల ఎస్పీఈ, ఏసీబీ కేసుల ప్రత్యేక న్యాయస్థానం ఎదుట హాజరుపరచనున్నట్లు వెల్లడించింది. ఈ కేసు ప్రస్తుతం దర్యాప్తులో ఉందని, ఫిర్యాదుదారుడి భద్రత దృష్ట్యా వివరాలను వెల్లడించడం లేదని పేర్కొంది.లంచం అడిగితే 1064కు ఫిర్యాదు చేయండి
ప్రభుత్వ ఉద్యోగి ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్ 1064కు ఫిర్యాదు చేయాలని అధికారులు సూచించారు. వాట్సాప్ నంబర్ 9440446106తో పాటు ఏసీబీ సామాజిక మాధ్యమాల ద్వారా కూడా సమాచారం అందించవచ్చని తెలిపారు. ఫిర్యాదుదారుల పేర్లు, వివరాలు గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు.

భారత్--వెస్టిండీస్ మ్యాచ్‌కు పటిష్ట పోలీసు బందోబస్తు

- ఉప్పల్ స్టేడియంలో 2,200 మంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లు
- 408 సీసీటీవీ కెమెరాలు.. డ్రోన్లతో నిరంతర నిఘా





మల్కాజిగిరి కమిషనరేట్, క్రైమ్ బ్యూరో అక్టోబర్ 12 (పీపుల్స్ న్యూస్)

భారత్--వెస్టిండీస్ జట్ల మధ్య అక్టోబర్ 14న రాత్రి 7 గంటలకు ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరగనున్న నాలుగో టీ20 అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌కు మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. మ్యాచ్‌ను ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు 2,200 మంది పోలీసు సిబ్బందితో విస్తృత బందోబస్తు ఏర్పాటు చేశారు. స్టేడియం లోపల, పరిసర ప్రాంతాల్లో 408 సీసీటీవీ కెమెరాల ద్వారా నిఘా ఏర్పాటు చేయడంతో పాటు డ్రోన్ల సహాయంతో భద్రతను పర్యవేక్షించనున్నారు. శాంతిభద్రతల విభాగం, ట్రాఫిక్ పోలీసులు, షీ టీమ్స్, బాంబు గుర్తింపు బృందాలు, ప్రత్యేక ఆపరేషన్ బృందాలు సహా వివిధ విభాగాలు సమన్వయంతో విధులు నిర్వహించనున్నాయి.మ్యాచ్‌కు తరలివచ్చే ప్రేక్షకులు, మహిళలు, పిల్లలు, క్రీడాకారుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ప్రత్యేక చర్యలు చేపట్టారు. స్టేడియం పరిసరాల్లో ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల రాకపోకల క్రమబద్ధీకరణపై ప్రత్యేక దృష్టి సారించారు. భారీగా ప్రేక్షకులు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉండనుంది."మీ భద్రత మా బాధ్యత -- మీ సహకారం మా బలం" అనే సందేశంతో మ్యాచ్‌కు వచ్చే ప్రేక్షకులు పోలీసులకు సహకరించాలని అధికారులు సూచిస్తున్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి..

- సర్కిల్ ఇన్స్పెక్టర్ జలందర్ రెడ్డి..
- విజిబుల్, కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా అవగాహన కార్యక్రమం





ఉప్పల్ : ప్రతినిధి శ్రవణ్ కుమార్ అక్టోబర్ 12 (పీపుల్స్ న్యూస్)

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని మేడిపల్లి ఇన్స్పెక్టర్ జలందర్ రెడ్డి అన్నారు. ప్రజలకు పోలీసుల సేవలను మరింత చేరువ చేయడంతో పాటు నేరాల నియంత్రణ, రహదారి భద్రతపై అవగాహన కల్పించేందుకు మేడిపల్లి పోలీసులు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. విజిబుల్ పోలీసింగ్, కమ్యూనిటీ పోలీసింగ్, పాదచారుల గస్తీలో భాగంగా, సోమవారం చెంగిచెర్ల పరిధిలోని వెంకటేశ్వర కాలనీ, కరుణప్రియ కాలనీల్లో మేడిపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది అవగాహన కార్యక్రమం చేపట్టారు. సెక్టార్ ఎస్ఐ ఉదయ్ భాస్కర్, బీట్ సిబ్బంది పాల్గొని, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రహదారి భద్రతా నియమాలపై స్థానికులకు వివరించారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, యువత వాటి బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరగాళ్ల మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్, సందేశాలు, అనుమానాస్పద లింకుల విషయంలో అప్రమత్తత అవసరమని వివరించారు. అలాగే వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, రహదారులపై ప్రయాణించేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజల భద్రతే లక్ష్యంగా పోలీసులు చేపడుతున్న గస్తీ, అవగాహన కార్యక్రమాలకు కాలనీవాసులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు చురుకుగా పాల్గొని పోలీసుల సూచనలు, సలహాలను తెలుసుకున్నారు. ప్రజల్లో భద్రతపై అవగాహన పెంపొందించడంతో పాటు పోలీసులకు, ప్రజలకు మధ్య సత్సంబంధాలను బలోపేతం చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని మేడిపల్లి పోలీసులు తెలిపారు.

పేదల ఇళ్ల పట్టాలపై జాప్యం వీడాలి..

- 58 జీవోను వెంటనే అమలు చేయాలి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వి.ఎస్. బోస్, జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ డిమాండ్



మేడ్చల్ జిల్లా : ప్రతినిధి శ్రవణ్ కుమార్ అక్టోబర్ 12 (పీపుల్స్ న్యూస్)

పేద ప్రజలకు ఇళ్ల స్థలాలపై చట్టబద్ధమైన హక్కులు కల్పించి, అర్హులైన ప్రతి కుటుంబానికి ఇళ్ల పట్టాలు అందించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వి.ఎస్. బోస్, జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మేడిపల్లి మండలం బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని భగత్ సింగ్ నగర్ కాలనీలో భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో సోమవారం జి. నాగరాజు అధ్యక్షతన నిర్వహించిన జనరల్ బాడీ సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో మాట్లాడి, వారి ఇళ్ల స్థలాలకు సంబంధించిన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వం 59 జీవోను విడుదల చేసిన విధంగానే 58 జీవోను కూడా అమలు చేసి, అర్హులైన పేదలకు ఇళ్ల పట్టాలు అందించాలని కోరారు. ఎన్నో ఏళ్లుగా ఇళ్ల స్థలాల్లో నివాసం ఉంటూ, తమకు చట్టబద్ధమైన హక్కులు కల్పించాలని ఎదురుచూస్తున్న పేద కుటుంబాల సమస్యలను ప్రభుత్వం ఇకనైనా పరిష్కరించాలని పేర్కొన్నారు. ఇళ్ల స్థలాలకు సంబంధించి ప్రభుత్వ నిర్ణయాల్లో జాప్యం కారణంగా పేదలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ సమస్యను మానవీయ దృక్పథంతో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ పేదల ఇళ్ల సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారం కావడం లేదని సీపీఐ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు కల్పించడం ప్రభుత్వాల బాధ్యతని, కేవలం హామీలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించాలని సూచించారు. భగత్ సింగ్ నగర్ కాలనీలో నివసిస్తున్న ప్రజల ఇళ్ల స్థలాలకు సంబంధించిన అంశాలను సంబంధిత అధికారులు పరిశీలించి, అర్హత కలిగిన కుటుంబాలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పేద ప్రజల హక్కుల పరిరక్షణ కోసం సీపీఐ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని నాయకులు స్పష్టం చేశారు. ఇళ్ల స్థలాలు, పట్టాలు, మౌలిక సదుపాయాలకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం ప్రజలను ఐక్యం చేసి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని తెలిపారు. 58 జీవో అమలులో ఉన్న సమస్యలను పరిష్కరించి, అర్హులైన పేదలకు పట్టాలు అందించే ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. పేదలకు న్యాయం జరిగే వరకు వారి పక్షాన నిలబడి పోరాటం కొనసాగిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు జె. లక్ష్మి, సీనియర్ నాయకులు వివి బాల్‌రాజ్, రచ్చ కిషన్, కావలి నరసింహ, సిహెచ్. మాధవి, కె. ప్రమీల, కె. మహాలక్ష్మి, ఇస్తారి, సోమరాజు, ఎంసీపీఐయూ మండల కార్యదర్శి ముడి మార్టిన్, సిహెచ్. మొగులయ్య, సోనీ, యాదగిరితో పాటు భగత్ సింగ్ నగర్ పాల్గొన్నారు.

ప్రైవేటు ఉపాధ్యాయులకు రక్షణ చట్టం అమలు చేయాలి

యాజమాన్యం మరియు ఉపాధ్యాయులపై దాడులను అరికట్టాలి..

బి స్మాట్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జలంధర్ రెడ్డి

అక్టోబర్ 12, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :



యాదాద్రి భువనగిరి జిల్లా, ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేస్తున్న యాజమాన్యం మరియు ఉపాధ్యాయులకు రక్షణ చట్టాన్ని అమలు చేయాలని బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడాల జలంధర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్న ప్రైవేటు ఉపాధ్యాయులకు తగిన గౌరవం, ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు వారిపై దాడులు జరగకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు.గతంలో ప్రైవేటు యాజమాన్యం మరియు ఉపాధ్యాయులపై జరిగిన దాడుల ఘటనలను ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. విద్యాబోధన చేస్తూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఉపాధ్యాయులే అభద్రతకు గురికావడం ఆందోళనకరమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులపై దాడులు జరిగినప్పుడు సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, బాధిత ఉపాధ్యాయులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు.ప్రైవేటు యాజమాన్యం మరియు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం గుర్తించి, వారి హక్కులకు భరోసా కల్పించాలని కోరారు.విద్యాసంస్థల్లో యాజమాన్యం మరియు ఉపాధ్యాయులకు గౌరవప్రదమైన పని వాతావరణం ఉండాలని, విధి నిర్వహణలో వారికి ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. యాజమాన్యం, ఉపాధ్యాయులపై దాడులు, వేధింపులను అరికట్టేందుకు సమర్థవంతమైన రక్షణ వ్యవస్థ అవసరమని ఆయన పేర్కొన్నారు. ప్రైవేటు ఉపాధ్యాయులకు రక్షణ చట్టాన్ని అమలు చేయడంతో పాటు వారి ఉద్యోగ భద్రత, గౌరవం, హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రైవేటు యాజమాన్యం, ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి, వారి న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

యాదగిరిగుట్టలో వైభవంగా గిరిప్రదక్షిణలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

- స్వాతి నక్షత్రం సందర్భంగా తెల్లవారుజామున ప్రత్యేక పూజలు
- రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని లక్ష్మీనరసింహుడికి ప్రార్థనలు



అక్టోబర్ 12, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :

యాదాద్రి భువనగిరి జిల్లా, యాదగిరిగుట్ట ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకుని సోమవారం నిర్వహించిన గిరిప్రదక్షిణలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. సోమవారం తెల్లవారుజామున 3 గంటలకు క్షేత్రానికి చేరుకున్న ఆయన, భక్తులతో కలిసి కొండ చుట్టూ నామస్మరణ చేస్తూ గిరిప్రదక్షిణ పూర్తి చేశారు. అనంతరం ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

బీహెచ్ఈఎల్ మెట్రో, సూర్యోదయ కాలనీల అభివృద్ధికి శశిధర్ రెడ్డి వినతి

- సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ జి. సృజనకు స్థానిక సమస్యలపై విజ్ఞప్తి



అక్టోబర్ 12 (అమీన్‌పూర్):

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి. సృజన ఐఏఎస్‌ను పార్టీ నాయకుడు శశిధర్ రెడ్డి అమీన్‌పూర్ సర్కిల్ పర్యటన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిశారు. బీరంగూడ డివిజన్ పరిధిలోని బీహెచ్ఈఎల్ మెట్రో, సూర్యోదయ కాలనీల్లో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని కోరారు.కాలనీల్లో రహదారుల మరమ్మతులు, మురుగు కాలువల శుభ్రత, వీధి దీపాల ఏర్పాటు, తాగునీటి సమస్యల పరిష్కారంపై కమిషనర్‌కు వివరించారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ప్రాంత అభివృద్ధే లక్ష్యంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని పేర్కొన్నారు. సమస్యలపై స్పందించిన కమిషనర్ సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేసి, అభివృద్ధి పనులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు సమాచారం.

కూల్చివేతలు ఉత్తుత్తివేనా?

మళ్లీ వెలిసిన అక్రమ షెడ్!

●కొంపల్లి సర్కిల్--56లో టౌన్ ప్లానింగ్ వైఫల్యంపై విమర్శలు

●ముడుపుల ఆరోపణలపై విచారణ జరిపించాలి



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 12 (పీపుల్స్ న్యూస్):

కూల్చివేతలు చేపట్టినా అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట పడటం లేదా? కొంపల్లి సర్కిల్--56 పరిధిలోని దూలపల్లిలో గతంలో కూల్చివేసిన స్థలంలోనే తిరిగి షెడ్డు నిర్మాణం జరుగుతోందనే ఆరోపణలు అధికారుల పనితీరుపై అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. కూల్చివేతల అనంతరం పర్యవేక్షణ లేకపోవడంతోనే నిర్మాణదారులు మళ్లీ పనులు చేపడుతున్నారా? అనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి.

ముడుపుల మాటల వెనుక వాస్తవాలేమిటి?

టౌన్ ప్లానింగ్ అధికారులకు భారీ మొత్తంలో ముడుపులు ఇచ్చామని నిర్మాణదారుడు చెప్పుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యాఖ్యల్లో వాస్తవాలు ఇంకా నిర్ధారణ కాలేదు. అయినప్పటికీ, ఆరోపణలపై విచారణ జరిపి నిజానిజాలను వెలికితీయాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.


కొంపల్లి సర్కిల్ 56 టౌన్ ప్లానింగ్ అధికారులు ముడుపులు అందకపోతే ఇలా.?


కొంపల్లి సర్కిల్ 56 టౌన్ ప్లానింగ్ అధికారులు కు ముడుపులు అందితే ఇలా.?



అధికారులకు కనిపించని నిర్మాణమా?

గతంలో కూల్చిన షెడ్డు మళ్లీ నిర్మాణ దశకు చేరుకునే వరకు సంబంధిత అధికారులు గుర్తించలేదా? అనుమతులు లేకుంటే పనులను ఎందుకు అడ్డుకోవడం లేదు? గతంలో చేపట్టిన కూల్చివేతకు సంబంధించిన చర్యలు ఏమయ్యాయి? అన్న ప్రశ్నలకు సమాధానాలు కరువయ్యాయి.

చర్యలు తీసుకుంటారా.. చేతులెత్తేస్తారా?

కొంపల్లి సర్కిల్--56 ఉన్నతాధికారులు వెంటనే క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టి నిర్మాణ అనుమతులను తనిఖీ చేయాలని స్థానికులు కోరుతున్నారు. అక్రమ నిర్మాణం నిర్ధారణైతే చర్యలు తీసుకోవడంతోపాటు, ముడుపుల ఆరోపణలపైనా నిష్పక్షపాత విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు. కూల్చివేతలకే పరిమితమవుతారా? తిరిగి నిర్మాణం జరగకుండా శాశ్వత చర్యలు తీసుకుంటారా? అన్నది అధికారుల స్పందనతో తేలాల్సి ఉంది.

సాయిరూప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నప్రసాదం పంపిణీ

- ఆకలితో ఉన్నవారికి అన్నదానం.. దాతల సహకారంతో సేవా కార్యక్రమం



అక్టోబర్ 12 (వేములవాడ):

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని రాజరాజేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో సోమవారం సాయిరూప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నప్రసాదం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. నిరాశ్రయులు, ఆకలితో ఉన్నవారు, ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు పిల్లి బాబురావు మాట్లాడుతూ, దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమానికి సహకరించిన ప్రతి దాతకు కృతజ్ఞతలు తెలియజేశారు. జోగాపూర్ (గుడిపేట)కు చెందిన గరిడే అమూల్య, నాగరాజు దంపతులు తమ కుమారుడు గరిడే సుహాన్స్ పుట్టినరోజు సందర్భంగా అన్నదానానికి సహకారం అందించారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు ఎద్దండి రాజు సరళ, బోడిగే రాజు, పబ్బ నర్సయ్య, గొంటి నవీన్, సుకుమార్, వాసాల హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐఆర్‌ను నిలిపివేయాలి.. తొలగించిన ఓట్లను పునరుద్ధరించాలి



అక్టోబర్ 12 (నారాయణఖేడ్):

ఎస్ఐఆర్ ప్రక్రియను నిలిపివేయాలని, తొలగించిన ఓట్లను పునరుద్ధరించాలని సీఐటీయూ డిమాండ్ చేసింది. ఈ మేరకు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నారాయణఖేడ్ మంగల్‌పేట్ బస్టాండ్ వద్ద సోమవారం నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా సీఐటీయూ డివిజన్ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ, ఓటరు జాబితా సవరణ పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. అవసరమైన పత్రాలు సమర్పించలేని నిరక్షరాస్యులు, సామాన్యులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఓటరు గుర్తింపు కార్డుకు ఆధార్‌ను అనుసంధానించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని, ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కార్మికులు రాజు, బాలప్ప, ఏసు, సాయిలు, చంద్రకళ, సిద్ధమ్మ, మరియమ్మ, బేబీ, శకుంతల, సుశీల తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు పరిరక్షణే లక్ష్యం: కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

- న్యూఢిల్లీలో కాంగ్రెస్ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



అక్టోబర్ 12 (న్యూఢిల్లీ):

దేశ ప్రజల ఓటు హక్కును పరిరక్షించడమే లక్ష్యంగా అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సోమవారం న్యూఢిల్లీలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ప్రజలు తమకు నచ్చిన ప్రభుత్వాన్ని ఎన్నుకునే హక్కు అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పేరుతో ఓటర్ల హక్కులకు విఘాతం కలిగించే చర్యలు జరుగుతున్నాయని, బీజేపీకి అనుకూలంగా ఎన్నికల పరిస్థితులను మార్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. స్వతంత్ర భారతదేశంలో ప్రజాస్వామ్యానికి ఓటు హక్కే పునాది అని, ప్రజలు తమకు నచ్చిన ప్రభుత్వాన్ని ఎన్నుకునే స్వేచ్ఛను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు.

భూ పరిపాలన పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలి

- అధికారులకు భూ పరిపాలన ప్రధాన కమిషనర్ లోకేష్ కుమార్ ఆదేశాలు



హైదరాబాద్ పల్స్ న్యూస్, అక్టోబర్ 12 (మంచిర్యాల):

భూ పరిపాలనకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని భూ పరిపాలన ప్రధాన కమిషనర్ లోకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో ప్రభుత్వ భూముల్లోని అర్హమైన ఖాళీ స్థలాలు, ఇళ్లు, ప్లాట్ల రిజిస్ట్రేషన్, పట్టణ భూ గరిష్ఠ పరిమితి, భూముల క్రమబద్ధీకరణ, సింగరేణి బొగ్గు గనుల పరిధిలోని భూ సంబంధిత పెండింగ్ దరఖాస్తులు, జీఓ నంబర్ 59 మార్గదర్శకాల అమలుపై సమీక్షించారు. గ్రామాల భూ పునఃసర్వే పురోగతిని కూడా పరిశీలించారు.

ఈ సందర్భంగా లోకేష్ కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఉత్తర్వులు, మార్గదర్శకాలు, సంబంధిత చట్టాలు, నిబంధనలు, కోర్టు ఆదేశాలకు అనుగుణంగా పెండింగ్ దరఖాస్తులను పరిశీలించి, అర్హమైన వాటిని పరిష్కరించాలని సూచించారు. భూ పునఃసర్వే కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, సిబ్బందికి తగిన శిక్షణ అందించాలని తెలిపారు. నాయబ్ తహసీల్దార్ నుంచి జూనియర్ అసిస్టెంట్ వరకు సర్వే విధానాలు, పరికరాల వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు.ప్రభుత్వ భూముల్లోని అర్హమైన ఖాళీ స్థలాలు, ఇళ్లు, ప్లాట్ల రిజిస్ట్రేషన్ దరఖాస్తులతో పాటు పట్టణ భూ గరిష్ఠ పరిమితి (యూఎల్సీ), భూముల క్రమబద్ధీకరణకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. సింగరేణి బొగ్గు గనుల పరిధిలోని భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తుల పరిష్కారంలో ప్రభుత్వ నిబంధనలను పాటించాలని, జీఓ నంబర్ 59 మార్గదర్శకాలను అమలు చేయాలని స్పష్టం చేశారు.జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు మాట్లాడుతూ, భూ పునఃసర్వే, అర్హమైన స్థలాలు, ఇళ్లు, ప్లాట్ల రిజిస్ట్రేషన్, యూఎల్సీ, భూముల క్రమబద్ధీకరణ, సింగరేణి పరిధిలోని భూ సంబంధిత పెండింగ్ దరఖాస్తులు, జీఓ నంబర్ 59 అమలుపై ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ శ్రీనివాస్, బి-సూపరింటెండెంట్ అతీష్, డి-సూపరింటెండెంట్ కవిత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

సిరిసిల్ల అర్బన్, అక్టోబరు 12 :

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారుల ను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహిం చిన ప్రజావాణిలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలపై కలెక్టర్, ఇతర అధికారుల కు వినతిపత్రం అందజేసి పరిష్కరించాలని కోరారు. ఈ ప్రజావాణిలో 129 ఫిర్యాదులు వచ్చాయి. వాటిని సంబంధిత జిల్లా అధికారులకు అందించి సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రజావాణి లో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, జడ్పీ సీఈవో వెంకటమాధవరావు తదితరులు పాల్గొన్నారు. కాగా, సిరిసిల్ల ఆర్డీవో కార్యా లయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 7, వేములవాడ ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి 1 దరఖాస్తులు వచ్చాయి.శివారులోని కేసీఆర్‌నగర్‌లో నెలకొన్న సమస్యలను గ్రామపంచాయతీ పాలకవర్గంతోపాటు అధికారులు పట్టించుకోవడంలేదని, వెంటనే సమస్యలను పరిష్కరించాలంటూ కాలనీ మహి ళలు కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమం లో రాగుల రోజా, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారులకు చైతన్యం కలిగించాలి డిసిఎస్ఓ వెంకటేష్




చెరుకు శ్రీనివాస్

నల్లగొండ్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి : ఉమ్మడి జిల్లా లో వినియోగదారులకు చైతన్యం కలిగించ డానికి సంఘాల ప్రతినిధులు కృషి చేయాలని జిల్లా పౌర సరఫరాల అధికారి టి.వెంకటేష్ కోరారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని డీసీఐసీ కార్యాలయంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా వినియోగదారుల సంఘాల సమన్వయ కమిటీ సమావేశం ఎన్.డి.సి.సి.సి. జిల్లా అధ్యక్షులు అన్నెబోయిన మట్టయ్య అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన డిసిఎస్ఓ టి.వెంకటేష్ మాట్లాడుతూ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం తమ వంతు సహ కారం అందిస్తామని వివరించారు.

తూనికలు కొలతలు శాఖ జిల్లా అధికారి శ్రీనివా స్ మాట్లా డుతూ వినియోగదారుల సంఘాల ప్రతినిధులు ప్రజల్లో అవగాహన చైతన్య కార్యక్ర మాలు నిర్వహించాలని సూచించారు. జిల్లా డ్రగ్ ఇన్ స్పెక్టర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ వినియో గదారుల హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తున్న సంఘాల ప్రతినిధు లను అభినంది ంచారు. క్యాట్కో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏలె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వినియోగదారుల సొసైటీలకు సంక్షేమ నిధి కోసం నీతి రిజిస్ట్రేషన్ పై అవగాహన కల్పించా రు. అనంతరం జిల్లా మాజీ అధ్యక్షుడు స్వర్గీయ ఎ.హిమగిరి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు నివాళులర్పించారు. ఈ సమావేశం లో డిసిఐసి జిల్లా కన్వీనర్లు చింతమల్ల గురవయ్య, పిల్లలమర్రి వెంకటేశ్వ ర్లు, కొడారి వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ట మనోహర్, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి అస్మా, ముస్తఫా, జిల్లా సహాయ కార్యదర్శి పసు నూరి రాంబాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ దువ్వ గీత, మిర్యాలగూడ డివిజన్ కన్వీనర్ సిహెచ్. సాంబశివరావు, చండూరు డివిజన్ కన్వీనర్ గండూరి నర్సింహ్మ, జిల్లా కార్యవర్గ సభ్యులు జూలూరు వెంకటేశం, తాందారి యాదయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పోచం సోమయ్య, ప్రతినిధులు పి.కవిత, వి.వాణిశ్రీ, సీతారాములు, హరి, పాషా, తదితరులు పాల్గొన్నారు.

ఎముకలే కాదు, గుండె ఆరోగ్యాన్ని సైతం కాపాడే విటమిన్ డి అధ్యయనంలో వెల్లడి



విటమిన్ డి శరీరంలో ఎముకల ఆరోగ్యాన్ని కాపాడడమే కాకుండా, గుండె ఆరోగ్యానికి సంబంధించిన కొన్ని కణ ప్రక్రియల్లోనూ కీలక పాత్ర పోషించే అవకాశం ఉందని పరిశోధనలు సూచిస్తున్నాయి. శరీరంలో ఈ విటమిన్ లోపిస్తే గుండె కణాల్లో ఒత్తిడి పెరిగి, సహజంగా కణాలను రక్షించే యాంటీఆక్సిడెం ట్ వ్యవస్థ బలహీనపడుతుందని హైదరాబా ద్‌లోని ఐసీఎంఆర్-నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ శాస్త్రవేత్తలు నిర్వహించిన అధ్యయన ంలో వెల్లడైంది. ఈ పరిశోధన అంతర్జాతీయ జర్నల్ స్టెరాయిడ్స్‌లో ప్రచురితమైంది. అయితే ఈ ఫలితాలు ప్రస్తుతం జంతువులు, కణాలపై నిర్వహించిన ప్రయోగాల ఆధారంగా వచ్చినవే కావడంతో, మనుషుల్లోనూ ఇదే ప్రభావం ఉంటుందో లేదో నిర్ధారించేందుకు మరిన్ని అధ్యయనాలు అవసరమని పరిశోధకులు స్పష్టం చేస్తున్నారు.ఎలుకలపై పరిశోధన..

ఈ అధ్యయనంలో భాగంగా ఎలుకలకు వివిధ స్థాయిల్లో విటమిన్ డి అందించి, వాటి గుండె ఆరోగ్యంపై ప్రభావాలను పరిశీలించారు. అలాగే ఆక్సీకరణ ఒత్తిడికి గురైన ఎలుకల గుండె కణాలపై ప్రయోగాలు నిర్వహించారు. విటమిన్ డి తక్కువగా లేదా తగినంతగా అంద ని ఎలుకల్లో గుండె కణాలకు ఆక్సీకరణ వల్ల కలిగే నష్టం పెరిగినట్లు గుర్తించారు. కణాలను రక్షించడంలో సహాయపడే గ్లుటాథయోన్ స్థాయి లు తగ్గడంతోపాటు, కీలకమైన యాంటీఆక్సిడెం ట్ ఎంజైమ్‌ల పనితీరు కూడా మందగించినట్లు తేలింది. అలాగే ఆక్సీకరణ ఒత్తిడి నుంచి కణాలను కాపాడే ఎన్ఆర్ఎఫ్2 అనే రక్షణ వ్యవస్థ పనితీరు దెబ్బతిన్నట్లు పరిశోధకులు గుర్తించారు.శరీరంలో ఈ విటమిన్ లోపిస్తే గుండె కణాల్లో ఒత్తిడి పెరిగి, సహజంగా కణాలను రక్షించే యాంటీఆక్సిడెంట్ వ్యవస్థ బలహీనపడుతుందని హైదరాబాద్‌లోని ఐసీఎం ఆర్-నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ శాస్త్రవేత్తలు నిర్వహించిన అధ్యయనంలో వెల్లడైంది. ఈ పరిశోధన అంతర్జాతీయ జర్నల్ స్టెరాయిడ్స్‌లో ప్రచురితమైంది. అయితే ఈ ఫలితాలు ప్రస్తుతం జంతువులు, కణాలపై నిర్వహించిన ప్రయోగాల ఆధారంగా వచ్చినవే కావడంతో, మనుషుల్లోనూ ఇదే ప్రభావం ఉంటుందో లేదో నిర్ధారించేందుకు మరిన్ని అధ్యయనాలు అవసరమని పరిశోధకులు స్పష్టం చేస్తున్నారు.ఎలుకలపై పరిశోధన..ఈ అధ్యయనంలో భాగంగా ఎలుకలకు వివిధ స్థాయిల్లో విటమిన్ డి అందించి, వాటి గుండె ఆరోగ్యంపై ప్రభావాలను పరిశీలించారు. అలాగే ఆక్సీకరణ ఒత్తిడికి గురైన ఎలుకల గుండె కణాలపై ప్రయోగాలు నిర్వహించారు. విటమిన్ డి తక్కువగా లేదా తగినంతగా అందని ఎలుకల్లో గుండె కణాలకు ఆక్సీకరణ వల్ల కలిగే నష్టం పెరిగినట్లు గుర్తించారు. కణాలను రక్షించడంలో సహాయపడే గ్లుటాథయోన్ స్థాయిలు తగ్గడంతోపాటు, కీలకమైన యాంటీఆక్సిడెంట్ ఎంజైమ్‌ల పనితీరు కూడా మందగించినట్లు తేలింది. అలాగే ఆక్సీకరణ ఒత్తిడి నుంచి కణాలను కాపాడే ఎన్ఆర్ఎఫ్2 అనే రక్షణ వ్యవస్థ పనితీరు దెబ్బతిన్నట్లు పరిశోధకులు గుర్తించారు.

కణాలపై తగ్గిన ఒత్తిడి..విటమిన్‌డి లోపం ఉన్న ఎలుకల గుండెలో కణాల అంతర్గత ఒత్తి డికి సంబంధించిన సంకేతాలు పెరిగినట్లు అధ్యయ నం వెల్లడించింది. ముఖ్యంగా ఎండోప్లాస్మిక్ రెటిక్యులమ్ ఒత్తిడి, ఆటోఫాజీ, అపోప్టోసిస్ వంటి ప్రక్రియలకు సంబంధించిన సూచికల్లో మార్పులు కనిపించాయి. అపోప్టోసిస్ అంటే కణాలు ప్రణాళికాబద్ధంగా మరణించే ప్రక్రియ. దీర్ఘకాలం పాటు విటమిన్ డి తగినంతగా అందకపోవడం వల్ల ఆక్సీకరణ ఒత్తిడి పెరిగి, క్రమంగా గుండె కణాలకు నష్టం కలిగించే అవకాశముందని పరిశోధకులు అభిప్రాయపడ్డా రు. ఎలుకల గుండె కణాలపై నిర్వహించిన మరో ప్రయోగంలోనూ ఆక్సీకరణ ఒత్తిడి కారణంగా కణాల మనుగడ తగ్గి, నష్టం పెరిగినట్లు గుర్తించారు.అయితే ప్రయోగాలకు ముందు గుండె కణాలకు విటమిన్ డి క్రియా శీల రూపాన్ని అందించినప్పుడు యాంటీఆక్సిడె ంట్ ప్రతిస్పందనలు మెరుగుపడి, కణాలపై ఒత్తిడి, నష్టం, మరణానికి సంబంధించిన సంకే తాలు తగ్గినట్లు పరిశోధకులు గుర్తించారు. ఈ ఫలితాలు విటమిన్ డి గుండె కణాలను ఆక్సీకర ణ ఒత్తిడి నుంచి రక్షించడంలో సహాయపడుతు ందనే అవకాశాన్ని సూచిస్తున్నాయి. అయినప్ప టికీ, ఈ ప్రయోగాల ఆధారంగా విటమిన్ డి లోపం నేరుగా మనుషుల్లో గుండె జబ్బులకు కారణమవుతుందని నిర్ధారించలేరు. మనుషుల్లో నూ ఇదే ప్రభావాలు కనిపిస్తాయా, విటమిన్ డి స్థాయిలకు గుండె ఆరోగ్యానికి మధ్య ఎలాంటి సంబంధం ఉందనే విషయాలను తెలుసుకోవ డానికి మరిన్ని పరిశోధనలు అవసరం. శరీరంలో ఈ విటమిన్ లోపిస్తే గుండె కణాల్లో ఒత్తిడి పెరిగి, సహజంగా కణాలను రక్షించే యాంటీఆక్సిడెం ట్ వ్యవస్థ బలహీనపడుతుందని హైదరాబాద్‌ లోని ఐసీఎం ఆర్-నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ శాస్త్రవేత్తలు నిర్వహించిన అధ్యయన ంలో వెల్లడైంది. ఈ పరిశోధన అంతర్జాతీయ జర్నల్ స్టెరాయిడ్స్‌లో ప్రచురితమైంది. వైద్యుల సలహా లేకుండా విటమిన్ డి సప్లిమెంట్లను అధిక మోతాదులో తీసుకోకుండా, అవసరమైతే పరీక్షలు చేయించుకుని లోపాన్ని గుర్తించడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

రైతులకు నిరంతరాయంగా త్రీఫేజ్ విద్యుత్ ఇవ్వాలి - త్రిపురారంలో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపిన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్



త్రిపురారం, అక్టోబర్ 12 ప్రతినిధి: రైతుల పంట లకు నిరంతరాయంగా త్రీఫేజ్ విద్యుత్ ఇవ్వాల ని డిమాండ్ చేస్తూ త్రిపురారం మండల కేంద్రంలో రైతులు, బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి రోడ్డుపై బైఠాయించి నిరసన తెలియజేసిన నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్, రాష్ట్ర మాజీ ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రామచంద్ర నాయక్.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ మాట్లాడుతూ..నాగార్జునసాగర్ నియోజకవర గానికి తలాపున కృష్ణమ్మ ప్రవహిస్తున్నా సాగు, తాగు నీరు ఇవ్వలేని అసమర్థ ప్రభుత్వం ఇది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దద్దమ్మ పాలన సాగిస్తున్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మి దిన్నర సంవత్సరాలలో 17 సార్లు సాగర్ ఎడమ కాలువకు రెండు పంటలకు సాగునీరు ఇచ్చిం ది. వ్యవసాయానికి 24 గంటల పాటు నాణ్యమై న ఉచిత విద్యుత్ అందజేసింది.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు వ్యతిరేక విధానాలు అవలంబించడం ద్వారా వ్యవసాయ రంగం పూర్తిగా దెబ్బతిన్నది. నాగార్జునసాగర్ జలాశయంలో 535 అడుగుల నీరు ఉన్నప్పటికీ సాగర్ ఎడమ కాలువకు నీటి విడుదల చేయలేదు. ఆయకట్టు సగభాగం బీడువారిపోయింది.కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన మూడు సంవత్సరాలలో ఆరు కారులలో మూడు కారులకు కూడా సక్రమంగా నీటిని వ్యవసాయానికి ఇవ్వలేకపోయింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే యాసంగిలో నీళ్లు లేక, కరెంటు లేక పొలాలు ఎండిపోయినాయి. ఒక ఏడాది సక్రమంగా నీ ళ్లు ఇచ్చి, మరల ఏడాది వానాకాలం నీరు ఇవ్వ లేదు, యాసంగికి క్రాప్ హాలిడే ప్రకటించింది. బోర్లు, బావుల కింద తిండి గింజల కోసం వరి సాగు చేసిన రైతులకు కూడా సక్రమంగా కరెం టు ఇవ్వడం లేదు. రోజుకు ఐదారు గంటలు కూడా వ్యవసాయానికి కరెంటు రావడం లేదు. కరెంటు కొందామన్నా దొరకడం లేదని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడడం బాధాకరం, సిగ్గుచేటు. వచ్చే యాసంగిలో కరెంటు, సాగు నీరు ఇవ్వలేమని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పడం విడ్డూరంగా ఉంది.యాసంగిలో రైతులెవరూ పంటలు పండి ంచవద్దని క్రాప్ హాలిడే ప్రకటించిన అసమర్థ ప్రభుత్వం ఇది. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న ప్పుడు వచ్చిన 24 గంటల కరెంటు ఇప్పుడు ఎందుకు రావడం లేదు? ప్రభుత్వ అసమర్థత, ముందుచూపు లేకపోవడం వలన వ్యవసాయ రంగం సంక్షోభంలో నిలబడింది.ఫ్యూచర్ సిటీ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపా రం చేస్తుంది. దోచుకోవడం, దాచుకోవడం కాంగ్రెస్ పార్టీ నాయకుల నైజం అయిపోయిం ది. కాంగ్రెస్ పార్టీని పాతర వేస్తేనే తెలంగాణకు మేలు జరుగుతుంది.

బాబు కేసీఆర్ పాలనే రాష్ట్రానికి శ్రీరామరక్ష అని అన్నారు.ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అధిక లోడుతో సుబాబుల్ లారీలు గ్రామాల మీదుగా యథేచ్ఛగా రవాణా



కారేపల్లి, అక్టోబర్ 12: ఖమ్మం జిల్లా కారేపల్లి మండలంలోని పలు గ్రామాల మీదుగా అధిక లోడుతో సుబాబుల్ కర్రలను తరలిస్తున్న లారీ లు ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. లారీ లపై పరిమితికి మించి ఎత్తుగా సుబాబుల్ కర్రలను లోడ్ చేసి రవాణా చేస్తుండటంతో గ్రామాల్లోని విద్యుత్ తీగలకు తగిలి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా గ్రామాల్లోని ఇరుకైన రహదారులు, తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగల వద్ద అధిక లోడుతో వెళ్లే లారీల రాకపోకలు ప్రమాదకరంగా మారుతున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. సుబాబుల్ కర్రలు విద్యుత్ తీగలకు తగిలితే విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగడంతోపాటు, వాహనదారు లు, రహదారిపై వెళ్లే ప్రజలు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారులు, వృద్ధులు, ద్విచక్ర వాహనదారులు నిత్యం రాక పోకలు సాగిస్తుంటారని, ఇలాంటి పరిస్థితుల్లో లారీల నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకో వాలని కోరుతున్నారు.ప్రమాదం జరిగిన తర్వాతే స్పందిస్తారా?గ్రామీణ ప్రాంతాల్లో రవాణా నిబంధనలు పాటిస్తున్నారా లేదా అనే విషయంపై సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అధిక ఎత్తులో లోడింగ్ చేస్తూ విద్యుత్ తీగలకు ప్రమాదం కలిగించే పరిస్థితులు ఉన్నప్పటికీ సంబంధిత శాఖల అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే ముందుగానే అప్రమత్తమై నివారణ చర్యలు చేపట్టాలని ప్రజలు సూచిస్తున్నారు.

రక్తపోటు అదుపులోకి రావడం లేదా అసలు కారణాలు ఇవే..




రక్తపోటు అంటే చాలామంది రెండు సంఖ్య లుగా మాత్రమే చూస్తారు. కానీ గుండె అలా చూడదు. రక్తపోటు ఎక్కువగా ఉండే పరిస్థితి దీర్ఘకాలం కొనసాగితే, శరీరంలోని అన్ని భాగాలకు రక్తాన్ని పంపించేందుకు గుండె మరింత శ్రమించాల్సి వస్తుంది. కాలక్రమేణా ఈ అదనపు ఒత్తిడి రక్తనాళాలను దెబ్బతీసి, గుండె జబ్బులు, గుండెపోటు, పక్షవాతం, మూత్రపిండాల వ్యాధుల ముప్పును పెంచుతుం ది. చికిత్స తీసుకుంటున్నప్పటికీ రక్తపోటు అదుపులోకి రాకపోతే ఈ ఆందోళన మరింత ఎక్కువగా ఉంటుంది. కనీసం మూడు రకాల మందులు తీసుకుంటున్నప్పటికీ రక్తపోటు 140/90 ఎంఎంహెచ్‌జీ లేదా అంతకంటే ఎక్కువగా కొనసాగితే దాన్ని రెసిస్టెంట్ హైపర్ టెన్షన్‌గా పరిగణిస్తారు. ఇలాంటి రోగులకు రక్తపోటు అదుపులో ఉన్నవారితో పోలిస్తే గుండెపోటు, పక్షవాతం, చివరి దశ మూత్రపిం డాల వ్యాధి, మరణం వంటి సమస్యల ముప్పు రెండు నుంచి ఆరు రెట్లు ఎక్కువగా ఉంటుందని అధ్యయనాలు చెబుతున్నాయి. భారత్‌లో పెరుగుతున్న సమస్య..భారత్‌లో ఈ సమస్య చాలామంది ఊహించిన దానికంటే పెద్దదే. తాజా ఎన్ఎఫ్‌హెచ్ఎస్-6 గణాంకాల ప్రకారం, 15 ఏళ్లు పైబడిన భారతీయ మహి ళల్లో 19.4 శాతం, పురుషుల్లో 22.1 శాతం మందికి రక్తపోటు ఎక్కువగా ఉంది లేదా దాన్ని నియంత్రించేందుకు మందులు వాడుతున్నారు. 17 లక్షల మందికి పైగా భారతీయులపై నిర్వహించిన ఒక విశ్లేషణలో, హైపర్‌టెన్షన్ ఉన్నవారిలో కేవలం 8.5 శాతం మందికే రక్తపోటు నియంత్రణలో ఉన్నట్లు తేలింది. సమర్థవంతమైన రక్తపోటు నియంత్రణ ఎంత పెద్ద సవాలో ఇది స్పష్టం చేస్తోంది. అయితే మందులు క్రమం తప్పకుండా తీసుకుంటూ, ఆహారంపై శ్రద్ధ పెట్టి, శారీరకంగా చురుకుగా ఉన్నప్పటికీ రక్తపోటు తగ్గకపోతే ఏం చేయాలి? అని చాలా మంది ఆందోళన చెందుతుంటారు. ఇందుకు నిపుణులు సమాధానాలు చెబుతున్నా రు. అధిక రక్తపోటును నియంత్రించడం ప్రతి సారీ మరో ట్యాబ్లెట్ వేసుకోవడం లేదా జీవన శైలిలో మరింత కఠినమైన మార్పులు చేయడం మాత్రమే కాదు. సరైన చికిత్స తీసుకుంటున్న ప్పటికీ రక్తపోటు ఎక్కువగానే ఉంటే, అది ఎందుకు అదుపులోకి రావడం లేదనే విషయా న్ని వైద్యులు పరిశీలించాల్సి ఉంటుంది.జీవనశై లి మార్పులు అవసరం..జీవనశైలిలో మార్పుల కు ఇప్పటికీ ఎంతో ప్రాధాన్యం ఉంది. ఉప్పు వినియోగాన్ని తగ్గించడం, ఆరోగ్యకరమైన బరువును కొనసాగించడం, క్రమం తప్పకుండా శారీరక వ్యాయామం చేయడం, మద్యపానాన్ని పరిమితం చేయడం, పొగాకు వినియోగాన్ని నివారించడం, తగినంత నిద్ర పొందడం వంటి చర్యలు రక్తపోటును మెరుగ్గా నియంత్రించేం దుకు సహాయపడతాయి. అయితే ఆరోగ్యకర మైన అలవాట్లు ఉన్నంత మాత్రాన ప్రతి ఒక్కరి లో రక్తపోటు ఒకే విధంగా స్పందిస్తుందని చెప్పలేం. నిజమైన ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ రక్తపోటు నిరంతరం ఎక్కువగా ఉంటే వైద్యప రమైన సమీక్ష చేయించుకోవాలి. చికిత్సకు లొం గని అధిక రక్తపోటుకు అనేక కారణాలు ఉంటా యి. వైద్యులు ముందుగా రోగి సూచించిన విధంగా మందులు తీసుకుంటున్నారా, రక్తపో టును సరిగ్గా కొలుస్తున్నారా అనే విషయాలను పరిశీలిస్తారు. అధిక ఉప్పు వినియోగం, ఊబ కాయం, స్లీప్ అప్నియా, మూత్రపిండాల వ్యాధి లేదా ఇతర మందుల వినియోగం రక్తపోటు పెరగడానికి కారణమవుతున్నాయా అనే విష యాన్ని కూడా చూస్తారు. వీటితోపాటు హార్మోన్ల కు సంబంధించిన కారణాలు ఏమైనా ఉన్నా యా అనేది కూడా పరిశీలిస్తారు.నిరంతరం రక్తపోటు పెరగడానికి కారణమయ్యే హార్మోన్లలో ఆల్డోస్టెరోన్ ఒకటి. శరీరంలో ఉప్పు, నీటి సమతుల్యతను నియంత్రించడంలో ఈ హార్మోన్ కీలక పాత్ర పోషిస్తుంది. ఆల్డోస్టెరోన్ అధికంగా ఉత్పత్తి అయితే శరీరంలో సోడియం, నీరు ఎక్కువగా నిల్వ ఉంటాయి. దీనివల్ల రక్తపోటు పెరుగుతుంది. కాలక్రమేణా రక్తనాళాలు, ఇతర అవయవాల్లో కూడా మార్పులు రావడానికి ఇది కారణమవుతుంది. అందుకే సాధారణ చికిత్స సరిపోనప్పుడు రోగి హైపర్‌టెన్షన్‌కు అసలు కారణం ఏమిటో తెలుసుకోవడం చాలా ముఖ్య ం. చాలాకాలంగా రక్తపోటు నియంత్రణలో లేకపోతే మందు మోతాదును పెంచడం లేదా మరో మందును చేర్చడం సాధారణ చికిత్సా విధానంగా ఉంది. ఇవి ఇప్పటికీ ముఖ్యమైన చర్యలే. అయితే ప్రస్తుతం హైపర్‌టెన్షన్ చికిత్స మరింత వ్యక్తిగతీకృత విధానం వైపు సాగుతోం ది. కేవలం రక్తపోటు సంఖ్యను చూడడంతో ఆగకుండా, ఆ రక్తపోటు పెరగడానికి వెనుక ఉన్న జీవశాస్త్రపరమైన కారణం ఏమిటో తెలుసుకోవడంపై వైద్యులు ఎక్కువగా దృష్టి పెడుతున్నారు. ఆల్డోస్టెరోన్ ఉత్పత్తి వంటి నిర్దిష్ట జీవసంబంధ మార్గాలను లక్ష్యంగా చేసుకునే ఆధునిక చికిత్సలు ఈ మార్పును ప్రతిబింబిస్తు న్నాయి.రోగి రక్తపోటు ఎందుకు నియంత్రణ లోకి రావడం లేదో అర్థమైన తర్వాత, తదుపరి చికిత్సా చర్యపై వైద్యులు మరింత సమర్థవంత ంగా నిర్ణయం తీసుకుంటారు.మెరుగుపరచడం మాత్రమే కాదు.

కొత్త పిచ్.. ఎలా స్పందిస్తుందో!

ఎర్ర, నల్ల మట్టి మిశ్రమంతో పిచ్ సిద్ధం

ఉప్పల్‌లో భారత్‌వెస్టిండీస్ నాలుగో టీ20.. భారీ స్కోర్లకు అవకాశం


హైదరాబాద్:భారత్, వెస్టిండీస్ టీ20 సిరీస్ భారీ స్కోర్లతో ఆసక్తికరంగా సాగుతున్న నేపథ్యంలో క్రికెట్ అభిమానుల దృష్టి హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంపై పడింది. ఈ సిరీస్‌లో నాలుగో టీ20 మ్యాచ్ బుధవారం ఉప్పల్‌లో జరగనుంది. సిరీస్‌ను గెలుచుకోవాలని భారత్ పట్టుదలతో ఉండగా, పోటీలో నిలిచి సిరీస్‌ను సమం చేయాలని వెస్టిండీస్ భావిస్తోంది. ఈ మ్యాచ్‌కు కొత్తగా రూపొందించిన పిచ్‌ను కేటాయించడంతో అది ఎలా స్పందిస్తుందన్న ఆసక్తి నెలకొంది. **15 ఏళ్ల తర్వాత కొత్త పిచ్‌లు**హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఉప్పల్ స్టేడియంలో సుమారు 15 ఏళ్ల తర్వాత పిచ్‌లను మార్చింది. గతంలో ఎర్రమట్టితో రూపొందించిన పిచ్‌లు ఉండగా, తాజాగా ఎర్రమట్టి, నల్లమట్టి మిశ్రమంతో కొత్త పిచ్‌లను సిద్ధం చేశారు. పిచ్‌లతోపాటు మైదానం వెలుపలి ప్రాంతాన్ని కూడా ఆధునీకరించే చర్యల్లో భాగంగా ఈ మార్పులు చేపట్టారు. కొత్త పిచ్‌పై భారత్‌వెస్టిండీస్ మ్యాచ్ జరగనుండటంతో బ్యాటింగ్, బౌలింగ్‌కు ఎలాంటి



పరిస్థితులు అనుకూలిస్తాయన్నది చర్చనీయాంశంగా మారింది.**గతంలో పరుగుల వరద** ఉప్పల్ స్టేడియం భారీ స్కోర్లకు పేరుగాంచింది. ఇక్కడ జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌ల్లో సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటర్లు భారీ పరుగులు సాధించారు. 2024లో బంగ్లాదేశ్‌తో జరిగిన టీ20 మ్యాచ్‌లో భారత్ 297 పరుగులు నమోదు చేసింది. 2025 ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ 286 పరుగులు సాధించింది. ఈ నేపథ్యంలో కొత్త పిచ్ కూడా బ్యాటర్లకు అనుకూలించి మరోసారి భారీ స్కోర్లకు వేదికగా మారుతుందా అన్న ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. **బ్యాట్‌కు, బంతికి సమాన పోటీ ఉంటుందా?** ఎర్రమట్టి పిచ్‌లపై సాధారణంగా బ్యాటింగ్ అనుకూలంగా ఉంటుంది. తాజాగా రూపొందించిన మిశ్రమ మట్టి పిచ్‌లో ఎర్రమట్టి లక్షణాలతోపాటు నల్లమట్టి స్వభావం కూడా ఉండనుంది. దీనివల్ల బంతికి మంచి వేగం, బౌన్స్ లభించే అవకాశం ఉంది. బంతి కొత్తగా ఉన్నప్పుడు బౌలర్లకు సహకారం లభించవచ్చని, బంతి పాతబడిన తర్వాత బ్యాటర్లు పరుగులు సాధించేందుకు అనుకూల పరిస్థితులు ఏర్పడవచ్చని అంచనా. ఈ పిచ్‌పై కూడా 200కు పైగా పరుగులు నమోదయ్యే అవకాశాలున్నాయని క్రికెట్ వర్గాలు భావిస్తున్నాయి. **సిరీస్ విజయం కోసం ఇరు జట్ల పోరాటం** భారత్ సిరీస్ విజయంపై దృష్టి పెట్టగా, వెస్టిండీస్ సిరీస్‌ను సమం చేయాలనే లక్ష్యంతో బరిలోకి దిగనుంది. కొత్త పిచ్‌పై టాస్ కీలకం కానుందా? తొలుత బ్యాటింగ్ చేసిన జట్టు భారీ స్కోరు సాధిస్తుందా? లేక బౌలర్లు ఆధిపత్యం చెలాయిస్తారా? అన్న ప్రశ్నలకు మ్యాచ్‌లోనే సమాధానం లభించనుంది. కొత్త పిచ్ స్వభావం, ఇరు జట్ల వ్యూహాలు, బ్యాటర్ల దూకుడు ఉప్పల్ మ్యాచ్‌ను మరింత ఆసక్తికరంగా మార్చనున్నాయి.

టీ20 సిరీస్ టైటిల్ స్పాన్సర్‌గా ముత్తూట్ ఫిన్‌కార్ప్

- భారత క్రికెట్‌తో మరింత చేరువయ్యే అవకాశం



హైదరాబాద్:భారత్, వెస్టిండీస్ మధ్య జరుగుతున్న టీ20 సిరీస్‌కు ముత్తూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్ టైటిల్ స్పాన్సర్‌గా వ్యవహరిస్తోంది. బుధవారం హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో నాలుగో టీ20 మ్యాచ్ జరగనున్న నేపథ్యంలో ఈ ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది. భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ)తో కుదిరిన ఒప్పందం ప్రకారం భారత్‌లో జరిగే దేశవాళీ, అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లకు ఈ సంస్థ టైటిల్ స్పాన్సర్‌గా వ్యవహరించనుంది. ఈ సందర్భంగా ముత్తూట్ ఫిన్‌కార్ప్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ థామస్ జార్జ్ మాట్లాడుతూ, భారత ప్రజలకు మరింత చేరువయ్యేందుకు క్రికెట్ ఒక అర్థవంతమైన వేదికగా ఉపయోగపడుతుందని తెలిపారు. దేశవ్యాప్తంగా కోట్లాది మంది అభిమానులను కలిపే క్రికెట్‌తో భాగస్వామ్యం తమ సంస్థకు ప్రత్యేక అవకాశమని పేర్కొన్నారు.బీసీసీఐ అధ్యక్షుడు మిథున్ మన్హాస్ మాట్లాడుతూ, భారత జట్టు స్వదేశీ సీజన్‌కు ముత్తూట్ ఫిన్‌కార్ప్ టైటిల్ స్పాన్సర్‌గా వ్యవహరించడం భారత క్రికెట్ విస్తృతి, ప్రజలతో దాని అనుబంధాన్ని ప్రతిబింబిస్తుందని అన్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా క్రికెట్ అభిమానులతో సంస్థ అనుబంధం మరింత బలపడనుంది.

గెలుపు ముంగిట హైదరాబాద్!

త్రిపుర రెండో ఇన్నింగ్స్ 99/7.. మరో 61 పరుగుల వెనుకంజ

ఇన్నింగ్స్ విజయంపై హైదరాబాద్ గురి



హైదరాబాద్:రంజీ ట్రోఫీ తొలి రౌండ్ మ్యాచ్‌లో హైదరాబాద్ జట్టు ఇన్నింగ్స్ విజయానికి చేరువైంది. బౌలర్లకు అనుకూలిస్తున్న పిచ్‌పై హైదరాబాద్ బౌలర్లు విజృంభించడంతో త్రిపుర జట్టు రెండో ఇన్నింగ్స్‌లోనూ తడబడుతోంది. తొలి ఇన్నింగ్స్‌లో 134 పరుగులకే కుప్పకూలిన త్రిపుర, రెండో ఇన్నింగ్స్‌లో 33 ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయి 99 పరుగులు చేసింది. దీంతో హైదరాబాద్ తొలి ఇన్నింగ్స్ ఆధిక్యాన్ని అధిగమించేందుకు ఇంకా 61 పరుగులు చేయాల్సి ఉంది. మిగిలిన మూడు వికెట్లను త్వరగా పడగొట్టి ఇన్నింగ్స్ విజయంతో టోర్నీలో శుభారంభం చేయాలని హైదరాబాద్ జట్టు పట్టుదలతో ఉంది.**తొలి ఇన్నింగ్స్‌లో హైదరాబాద్ ఆధిపత్యం**అంతకుముందు హైదరాబాద్ తన తొలి ఇన్నింగ్స్‌లో 294 పరుగులకు ఆలౌటై 160 పరుగుల కీలక ఆధిక్యాన్ని సాధించింది. బ్యాటర్లు సమష్టిగా రాణించడంతో జట్టు ప్రత్యర్థిపై పైచేయి సాధించింది. తన్మయ్ అగర్వాల్ 54 పరుగులతో అర్ధశతకం సాధించగా, రుతిక్ యాదవ్ 150 బంతుల్లో ఐదు ఫోర్లతో 61 పరుగులు చేసి జట్టుకు అండగా నిలిచాడు. సీవీ మిలింద్ 55 బంతుల్లో ఐదు ఫోర్లు, రెండు సిక్సర్లతో 40 పరుగులు సాధించాడు. రాహుల్ 119 బంతుల్లో 40 పరుగులు చేయగా, అనికెత్ రెడ్డి 20 పరుగులు చేశాడు. త్రిపుర బౌలర్లలో సందీప్ సర్కార్ అద్భుతంగా బౌలింగ్ చేసి ఎనిమిది వికెట్లు పడగొట్టాడు. అయినప్పటికీ హైదరాబాద్ బ్యాటర్లు కీలక పరుగులు సాధించడంతో జట్టు భారీ ఆధిక్యాన్ని అందుకుంది.

రెండో ఇన్నింగ్స్‌లోనూ త్రిపురకు కష్టాలు 160 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన త్రిపుర బ్యాటర్లు హైదరాబాద్ బౌలర్లను ఎదుర్కోవడంలో ఇబ్బందులు పడ్డారు. వరుసగా వికెట్లు కోల్పోవడంతో జట్టు కష్టాల్లో పడింది. స్పిన్నర్ తనయ్ త్యాగరాజన్ మూడు వికెట్లు పడగొట్టి ప్రత్యర్థి బ్యాటింగ్ క్రమాన్ని దెబ్బతీశాడు. కెప్టెన్ మహ్మద్ సిరాజ్ రెండు వికెట్లు తీసి తన వంతు పాత్ర పోషించాడు. రుతిక్ యాదవ్, అభిరాథ్ రెడ్డి చెరో వికెట్ సాధించి త్రిపురను మరింత ఒత్తిడిలోకి నెట్టారు. రెండో ఇన్నింగ్స్‌లో 99 పరుగులకే ఏడు వికెట్లు కోల్పోయిన త్రిపుర ఇంకా 61 పరుగుల వెనుకంజలో ఉండటంతో హైదరాబాద్ విజయం దాదాపు చేరువలో కనిపిస్తోంది. చివరి రోజు ఉదయం సెషన్‌లో మిగిలిన మూడు వికెట్లు త్వరగా తీస్తే ఇన్నింగ్స్ విజయాన్ని అందుకునే అవకాశం ఉంది.బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో సమష్టిగా రాణించిన హైదరాబాద్ జట్టు రంజీ ట్రోఫీలో తొలి విజయాన్ని నమోదు చేయాలని చూస్తోంది. తొలి ఇన్నింగ్స్‌లో సాధించిన ఆధిక్యం, రెండో ఇన్నింగ్స్‌లో బౌలర్ల ప్రదర్శన జట్టుకు కలిసొచ్చాయి. త్రిపుర మిగిలిన వికెట్లను కాపాడుకుంటూ లోటును అధిగమించేందుకు ప్రయత్నించనుండగా, హైదరాబాద్ బౌలర్లు మ్యాచ్‌ను త్వరగా ముగించాలనే లక్ష్యంతో బరిలోకి దిగనున్నారు. చివరి రోజు ఆటలో హైదరాబాద్ ఇన్నింగ్స్ విజయాన్ని అందుకుంటుందా అన్నది ఆసక్తికరంగా మారింది

ఎంఎస్ఎల్ విజేత రేజింగ్ బుల్స్

- ఫైనల్లో సన్‌క్రెస్ట్ వారియర్స్‌పై మూడు వికెట్లతో విజయం



మాస్టర్స్ సూపర్ క్రికెట్ లీగ్ (ఎంఎస్ఎల్) తొలి సీజన్ విజేతగా రేజింగ్ బుల్స్ నిలిచింది. ఆదివారం జరిగిన ఉత్కంఠభరిత ఫైనల్లో సన్‌క్రెస్ట్ వారియర్స్‌పై మూడు వికెట్ల తేడాతో విజయం సాధించి టైటిల్‌ను కైవసం చేసుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన సన్‌క్రెస్ట్ వారియర్స్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 157 పరుగులు చేసింది. రామ్ పాటిల్ 40 పరుగులతో రాణించాడు. రేజింగ్ బుల్స్ కెప్టెన్ హరీశ్ మూడు వికెట్లు పడగొట్టి ప్రత్యర్థి జట్టు పరుగుల వేగాన్ని నియంత్రించాడు.అనంతరం 158 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన రేజింగ్ బుల్స్ 19.2 ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయి 158 పరుగులు చేసి విజయాన్ని అందుకుంది. పవన్ చెరుకూరి 47 పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడగా, ఓపెనర్ అబిద్ అజహరుద్దీన్ 41 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. సిరీస్ అంతటా నిలకడగా రాణించిన నీరజ్ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా, ఫైనల్లో మూడు వికెట్లు తీసిన హరీశ్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.మాస్టర్స్ క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ లీగ్‌కు మంచి స్పందన లభించిందని అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.పి. రెడ్డి తెలిపారు. వచ్చే ఏడాది నుంచి రెండు సీజన్లు నిర్వహించడంతోపాటు, ఆటగాళ్ల ప్రదర్శన ఆధారంగా వేలం నిర్వహించే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. వెటరన్ క్రికెటర్ల ప్రతిభను ప్రదర్శించేందుకు ఈ లీగ్ మంచి వేదికగా నిలిచిందని మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. భవిష్యత్తులో పోటీలను దక్షిణ మండల స్థాయి నుంచి దేశవ్యాప్తంగా విస్తరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

టీ20ల్లో వెస్టిండీస్ ప్రపంచ రికార్డు!

- 2 వేల సిక్సర్లు బాదిన తొలి జట్టుగా చరిత్ర
- రెండో స్థానంలో భారత్.. మూడో స్థానంలో న్యూజిలాండ్



క్రీడలు: పొట్టి ఫార్మాట్ క్రికెట్‌లో వెస్టిండీస్ జట్టు సరికొత్త చరిత్ర సృష్టించింది. పురుషుల టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో 2 వేల సిక్సర్లు బాదిన తొలి జట్టుగా ప్రపంచ రికార్డు నెలకొల్పింది. భారత్‌తో ఇండోర్‌లో జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో కరీబియన్ ఆటగాళ్లు ఈ ఘనతను సాధించారు. ఈ మ్యాచ్‌కు ముందు వెస్టిండీస్ ఖాతాలో 1,997 సిక్సర్లు ఉండగా, మరో మూడు సిక్సర్లు బాదితే ఈ మైలురాయిని చేరుకునే అవకాశం ఉంది. మ్యాచ్‌లో దూకుడుగా ఆడిన వెస్టిండీస్ బ్యాటర్లు ఆ లక్ష్యాన్ని అందుకున్నారు.**దూకుడైన ఆటతో అరుదైన ఘనత** టీ20 క్రికెట్‌లో భారీ షాట్లు ఆడటానికి వెస్టిండీస్ ఆటగాళ్లు పెట్టింది పేరు. గతంలో క్రిస్ గేల్, కీరన్ పొలార్డ్, ఆండ్రీ రస్సెల్ వంటి విధ్వంసకర బ్యాటర్లు ఈ ఫార్మాట్‌లో తమదైన ముద్ర వేశారు. వారి వారసత్వాన్ని ప్రస్తుత ఆటగాళ్లు కూడా కొనసాగిస్తున్నారు. ఫలితంగా అంతర్జాతీయ టీ20ల్లో 2 వేల సిక్సర్ల మైలురాయిని అందుకున్న తొలి జట్టుగా వెస్టిండీస్ నిలిచింది.**భారత్ కూడా వెనుకంజలో లేదు** ఈ జాబితాలో భారత జట్టు రెండో స్థానంలో కొనసాగుతోంది. భారత బ్యాటర్లు ఇప్పటివరకు 1,997 సిక్సర్లు బాదారు. వెస్టిండీస్ రికార్డుకు భారత్ చేరువలోనే ఉంది. న్యూజిలాండ్ 1,585 సిక్సర్లతో మూడో స్థానంలో ఉండగా, పాకిస్థాన్ 1,500 సిక్సర్లతో నాలుగో స్థానంలో నిలిచింది. దక్షిణాఫ్రికా 1,407, ఇంగ్లండ్ 1,406, ఆస్ట్రేలియా 1,400 సిక్సర్లతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.**రికార్డు సాధించినా.. మ్యాచ్‌లో భారత్‌దే విజయం** ఇండోర్‌లో జరిగిన మూడో టీ20లో వెస్టిండీస్ జట్టు చారిత్రక రికార్డు సాధించినప్పటికీ, మ్యాచ్‌లో మాత్రం భారత్ విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత జట్టు 20 ఓవర్లలో 223 పరుగులు చేసింది. అభిషేక్ శర్మ 30 బంతుల్లో 69 పరుగులతో చెలరేగగా, ఇషాన్ కిషన్ 18 బంతుల్లో 37 పరుగులు సాధించాడు. లక్ష్య ఛేదనలో వెస్టిండీస్ గట్టిగా పోరాడినా, భారత బౌలర్లు కీలక సమయాల్లో వికెట్లు తీసి జట్టుకు 14 పరుగుల విజయాన్ని అందించారు. దీంతో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భారత్ 21 ఆధిక్యంలోకి వెళ్లింది.మొత్తంగా, భారీ సిక్సర్లు బాదడంలో వెస్టిండీస్ జట్టు తన ప్రత్యేకతను మరోసారి చాటుకుంది. అదే సమయంలో భారత్ కూడా ఈ జాబితాలో అగ్రస్థానానికి చేరువగా ఉండటంతో రానున్న మ్యాచ్‌ల్లో ఈ రికార్డు మరింత ఆసక్తికరంగా మారనుంది.

టీసీఏతో గ్రామీణ క్రికెటర్లకు భరోసా!



32 జిల్లాల యువ ఆటగాళ్లకు అన్యాయం జరగకుండా పోరాటం

అవసరమైతే బీసీసీఐ కార్యాలయం ఎదుట వేల మందితో ధర్నా: ధరం గురువారెడ్డి

హైదరాబాద్: తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లోని క్రికెటర్ల ప్రతిభను వెలికితీసి, వారికి సరైన శిక్షణ అందించి, రంజీ ట్రోఫీతో పాటు జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించే స్థాయికి తీర్చిదిద్దడమే తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (టీసీఏ) ప్రధాన లక్ష్యమని ఆ సంఘం ప్రధాన కార్యదర్శి ధరం గురువారెడ్డి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో ప్రతిభ ఉన్నప్పటికీ, తగిన అవకాశాలు లభించక పలువురు యువ ఆటగాళ్లు వెనుకబడుతున్నారని ఆయన పేర్కొన్నారు.ఆదివారం వరంగల్‌లోని కాకతీయ విశ్వవిద్యాలయం మైదానంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్-19 లీగ్ చాంపియన్‌షిప్ పోటీలను టీసీఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయచందర్‌రెడ్డితో కలిసి గురువారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామీణ క్రికెటర్లకు అవకాశాలు కల్పించడం, వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం అవసరమని ఆయన స్పష్టం చేశారు.తెలంగాణలోని 32 జిల్లాల క్రికెటర్లకు తీవ్ర అన్యాయం జరుగుతోందని గురువారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ఎదిగే క్రీడాకారులకు సమాన అవకాశాలు కల్పించాలని, వారి ప్రతిభకు తగిన గుర్తింపు లభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. క్రికెట్‌లో ప్రతిభకు ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రాంతంతో సంబంధం లేకుండా అర్హులైన ఆటగాళ్లకు ముందుకు వెళ్లే అవకాశం కల్పించాలని అన్నారు.గ్రామీణ క్రికెటర్లకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించేందుకు అవసరమైతే భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) కార్యాలయం ఎదుట వేల మందితో ధర్నా నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. గ్రామీణ ప్రాంత యువ ఆటగాళ్లకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో క్రికెట్ ప్రతిభను వెలికితీసి, యువ ఆటగాళ్లకు సరైన వేదిక కల్పించడమే లక్ష్యంగా టీసీఏ పనిచేస్తోందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

మేధ, జై జాస్తి జంటగా

మైత్రీ మూవీ మేకర్స్ కొత్త చిత్రం



టాలీవుడ్‌లో సీనియర్ నటుడు శ్రీకాంత్ కుమార్తె మేధ మేకా హీరోయిన్‌గా అరంగేట్రం చేస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండటంతో ఈ ప్రాజెక్ట్‌పై ఆసక్తి నెలకొంది. జై జాస్తి హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి 'మైత్రీ ఇన్ లవ్' అనే వర్కింగ్ టైటిల్‌ను పరిశీలిస్తున్నారు. సోమవారం ఈ సినిమా పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా చిత్ర బృందం ఒక ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేసింది. "వారితో మొదలై, మీ హృదయాల్లో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకునే ప్రేమకథ ఇది" అనే వ్యాఖ్యతో ఈ పోస్టర్‌ను పంచుకుంది. ఇది ఒక



అందమైన ప్రేమకథగా రూపుదిద్దుకోనుందని నిర్మాతలు తెలిపారు. ఈ చిత్రానికి పృథ్వీ వనం దర్శకత్వం వహిస్తుండగా, మహేశ్ బాబు. పి క్రియేటర్‌గా వ్యవహరిస్తున్నారు.

ఈ కొత్త సినిమా టైటిల్, ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలోనే అధికారికంగా వెల్లడించనున్నారు. కాగా, నేటి ముహూర్తం ఈవెంట్ కు టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, నటుడు శ్రీకాంత్ తదితరులు హాజరయ్యారు. దర్శకురాలు నందినిరెడ్డి ముహూర్తం షాట్ కు క్లాప్ కొట్టారు.

అల్లు అర్జున్ తో మాట్లాడుతున్న ఫొటోను పంచుకున్న లోకేశ్

"ఆసక్తికరమైన అప్‌డేట్స్ త్వరలోనే.." అంటూ క్యాప్షన్



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, దర్శకుడు లోకేశ్ కనగరాజ్ కాంబినేషన్‌లో రాబోతున్న సినిమా 'ఏఏ23'పై ఆసక్తికర అప్‌డేట్ వచ్చేసింది. ఈ ప్రాజెక్టు ఆగిపోయిందంటూ ఇటీవల ప్రచారం జరగ్గా.. దర్శకుడు లోకేశ్ తాజా పోస్టుతో ఆ ఊహాగానాలకు తెరదించారు. త్వరలోనే ఆసక్తికరమైన వివరాలు వెల్లడిస్తామని ప్రకటించారు.లోకేశ్ కనగరాజ్ సోమవారం తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో అల్లు అర్జున్‌తో మాట్లాడుతున్న ఫొటోను పంచుకున్నారు. "ఆసక్తికరమైన అప్‌డేట్స్ త్వరలోనే వస్తున్నాయి" అంటూ క్యాప్షన్ జత చేశారు. దీంతో ఈ సినిమాపై అభిమానుల్లో మళ్లీ అంచనాలు పెరిగాయి.అల్లు అర్జున్, లోకేశ్ కనగరాజ్ తొలిసారి కలిసి పనిచేయనున్నట్లు ఈ ఏడాది జనవరిలో అధికారికంగా ప్రకటించారు. ఆ సందర్భంగా విడుదల చేసిన వీడియో ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించింది. అందులో ఓ సింహం స్థిరంగా నిలబడగా.. దాని చుట్టూ కొన్ని నక్కలు తిరుగుతూ ఆధిపత్యం చెలాయించేందుకు ప్రయత్నిస్తాయి. ఈ వీడియో సినిమా కథ గురించి పెద్దగా వివరాలు వెల్లడించకపోయినా.. ప్రాజెక్టుపై భారీ అంచనాలు పెంచింది.'ఏఏ23'ను మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించనున్నారు. గతంలో అల్లు అర్జున్ నటించిన బ్లాక్‌బస్టర్ 'పుష్ప'ను కూడా ఈ నిర్మాణ సంస్థే తెరకెక్కించింది. అయితే 'ఏఏ23' కథ, ఇతర నటీనటులు, చిత్రీకరణ వివరాలపై అధికారికంగా మరింత సమాచారం రావాల్సి ఉంది.మరోవైపు అల్లు అర్జున్ ప్రస్తుతం దర్శకుడు అట్లీ తెరకెక్కిస్తున్న 'రాకా' చిత్రంతో బిజీగా ఉన్నారు. ఇందులో దీపికా పదుకొణె కథానాయికగా నటిస్తున్నారు. అల్లు అర్జున్, దీపికా తొలిసారి జంటగా కనిపించనున్న ఈ సినిమాపైనా అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ఏప్రిల్ 8న అల్లు అర్జున్ 44వ పుట్టినరోజు సందర్భంగా 'రాకా'ను అధికారికంగా ప్రకటించడంతో పాటు ఆయన ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.ఇప్పుడు 'ఏఏ23'పై లోకేశ్ చేసిన తాజా ప్రకటనతో ఈ ప్రాజెక్టు ఎప్పుడు పట్టాలెక్కుతుందా? ఎలాంటి కథతో ప్రేక్షకుల ముందుకు వస్తుందా? అన్న ఉత్కంఠ మొదలైంది.

నా జీవితంలో చేసిన అతిపెద్ద ప్రయోగం అదే..

ఆసక్తికర విషయాలు చెప్పిన రాజమౌళి



దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి కెరీర్‌లో 'బాహుబలి'కి ప్రత్యేక స్థానం ఉంది. ఈ సినిమాతో ఆయన పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు సంపాదించగా, 'ఆర్ఆర్ఆర్'తో అంతర్జాతీయ ప్రేక్షకులకు మరింత చేరువయ్యారు. అయితే తనకు అత్యంత సంతృప్తినిచ్చిన సినిమా మాత్రం 'బాహుబలి' కాదని రాజమౌళి వెల్లడించారు. తనలో నిజమైన ఆత్మవిశ్వాసాన్ని నింపిన చిత్రం 'ఈగ' అని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

సూపర్‌స్టార్ మహేశ్ బాబుతో కలిసి రాజమౌళి తెరకెక్కిస్తున్న 'వారణాసి' ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. ఈ నేపథ్యంలో ఓ ప్రముఖ మీడియా ఛానల్‌తో మాట్లాడిన ఆయన తన సినీ ప్రయాణానికి సంబంధించిన పలు విషయాలను పంచుకున్నారు. ప్రేక్షకులు తన కెరీర్‌ను 'బాహుబలి'కి ముందు, తర్వాత అని విభజించి చూస్తారని, కానీ తన దృష్టిలో మాత్రం 'ఈగ'కు ముందు, తర్వాత అనే విభజన ఉంటుందని తెలిపారు.'ఈగ' తన కెరీర్‌లో చేసిన అతిపెద్ద ప్రయోగమని రాజమౌళి చెప్పారు. ఒక ఈగను ప్రధాన పాత్రగా తీసుకుని, దాని చుట్టూ భావోద్వేగాలతో కూడిన కథను నడిపించడం తనకు ఎంతో ప్రత్యేకమైన అనుభవమని వివరించారు. ఆ సినిమా తనకు అందించిన సంతృప్తి మాటల్లో చెప్పలేనిదని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఎన్ని సినిమాలు తీసినా 'ఈగ' తనకు ఎప్పటికీ ప్రత్యేకంగానే ఉంటుందని స్పష్టం చేశారు.రాజమౌళి వ్యాఖ్యలు ప్రస్తుతం సినీ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతున్నాయి. భారీ స్థాయి చిత్రాలతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు, తనకు వ్యక్తిగతంగా ఎంతో తృప్తినిచ్చిన సినిమాగా 'ఈగ'ను పేర్కొనడం విశేషం. మరోవైపు మహేశ్ బాబుతో రూపొందిస్తున్న 'వారణాసి'పై కూడా భారీ అంచనాలు నెలకొన్నాయి.



అసలు ఊహించలేదు..

జడ్జిగా అవకాశం రావడంపై అనుపమ కామెంట్స్!

టాలీవుడ్ టాలెంటెడ్ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నారు. తెలుగుతో పాటు ఇతర భాషల్లోనూ నటిస్తూ అదరగొడుతున్న ఆమె, త్వరలోనే 'క్రేజీ కల్యాణం' సినిమాతో అక్టోబర్ 16న ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ సినిమా ప్రమోషన్లలో బిజీగా ఉన్న అనుపమ, ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పాల్గొని తన కెరీర్‌కు సంబంధించిన ఎన్నో ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ముఖ్యంగా రియాలిటీ షోకి జడ్జిగా మారడంపై ఆమె చేసిన కామెంట్స్ ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. షాకింగ్‌గా అనిపించింది: ఇంటర్వ్యూలో భాగంగా "అది కొత్త ఏమీ కాదు.. జడ్జి అవ్వడం, డాన్స్ షో చేయడం మీకు ఎలా అనిపించింది?" అని ప్రశ్నించగా, అనుపమ చాలా సరదాగా స్పందించారు. "నాకు కూడా ఇదొక పెద్ద షాకే. నేను అసలు ఊహించలేదు. సడన్‌గా అలాంటి ఒక అవకాశం వచ్చింది. కొత్త విషయాలను ప్రయోగాత్మకంగా చేయడం నాకు ఇష్టం కాబట్టి వెంటనే ఓకే చెప్పాను. ఇక ఇప్పటికే సినిమాలు, షార్ట్ ఫిలిమ్స్, మ్యూజిక్ వీడియోలు చేశాను" అంటూ తన ఆశ్చర్యంతో పాటు ఎగ్జైట్‌మెంట్‌ను పంచుకున్నారు. 'ఢీ' షోలో జడ్జిగా ఎంట్రీ: తెలుగు ప్రేక్షకులను అలరిస్తున్న 'ఢీ' డ్యాన్స్ షోకు అనుపమ పరమేశ్వరన్, జానీ మాస్టర్ జడ్జ్‌లుగా వ్యవహరిస్తున్నారు. సినిమాల్లో గ్లామర్, యాక్టింగ్‌తో అలరించే అనుపమ, తొలిసారి ఒక డ్యాన్స్ రియాలిటీ షోకి జడ్జిగా ఎంట్రీ ఇవ్వడం ఆమె కెరీర్‌లో మరో విశేషంగా నిలిచింది. పల్లెటూరి నేపథ్యంలో 'క్రేజీ కల్యాణం': ఇదిలా ఉంటే, అక్టోబర్ 16న విడుదల కానున్న 'క్రేజీ కల్యాణం' సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. బద్రప్ప గాజుల దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో తరుణ్ భాస్కర్, అనుపమ పరమేశ్వరన్, అఖిల్ రాజ్ ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఇక తెలంగాణ గ్రామీణ నేపథ్యం, బంధువుల గొడవలు, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా సాగే ఈ సినిమా ట్రైలర్ ఇటీవల విడుదలై యూట్యూబ్‌లో దూసుకుపోతోంది.

పవన్ కల్యాణ్ తొలి సినిమాకు 30 ఏళ్లు..


అల్లు అరవింద్ స్పెషల్ నోట్

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ సినీ పరిశ్రమలో 30 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రత్యేక లేఖను విడుదల చేశారు. పవన్ కల్యాణ్ సినీ ప్రస్థానం, ఆయన సామాజిక దృక్పథాన్ని ప్రశంసిస్తూ రాసిన ఈ లేఖ ప్రస్తుతం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.

"ప్రియమైన శ్రీ పవన్ కల్యాణ్ గారికి, మన ఇద్దరి కలయికలో వచ్చిన మొదటి సినిమా విడుదలై 30 సంవత్సరాలు పూర్తయిందని తెలిసి ఆశ్చర్యానికి, దాదాపు షాక్‌కు గురయ్యాను. ఈ పరిశ్రమలో మీరు అద్భుతమైన ప్రయాణాన్ని సాగించారు. 30 ఏళ్లు పూర్తి చేసుకున్న మీకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు" అని అల్లు అరవింద్ తన లేఖలో పేర్కొన్నారు.

పవన్ కల్యాణ్ భవిష్యత్తును ఉద్దేశిస్తూ, "మీరు ఎంచుకున్న మార్గంలో మరిన్ని సంవత్సరాలు విజయం సాధించి, సంతృప్తికరమైన జీవితం గడపాలని నేను ఆకాంక్షిస్తున్నాను. అన్నింటికంటే ముఖ్యంగా, సినిమాలకు అతీతంగా సమాజం పట్ల మీకున్న విస్తృత దృష్టిని, మీరు చేస్తున్న సేవను నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను" అని కొనియాడారు. చివరగా, "డియర్ కల్యాణ్, మరోసారి అభినందనలు. నా శుభాకాంక్షలు, ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయి" అని అల్లు అరవింద్ తన లేఖను ముగించారు.

పవన్ కల్యాణ్ కథానాయకుడిగా పరిచయమైన "అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి" చిత్రానికి అల్లు అరవింద్ నిర్మాతగా వ్యవహరించిన విషయం తెలిసిందే. మూడు దశాబ్దాల క్రితం ప్రారంభమైన వారి ప్రొఫెషనల్ బంధాన్ని గుర్తుచేసుకుంటూ, నేడు పవన్ కల్యాణ్ ఒక నటుడిగానే కాకుండా ఉప ముఖ్యమంత్రిగా ప్రజాసేవలో ఉన్న తరుణంలో అల్లు అరవింద్ ఈ లేఖ రాయడం ప్రాధాన్యత సంతరించుకుంది.పవన్ కల్యాణ్, సుప్రియ యార్లగడ్డ జంటగా ఈవీవీ సత్యనారాయణ దర్శకత్వంలో వచ్చిన 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' చిత్రం 1996 అక్టోబరు 11న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ తొలి చిత్రంలో పవన్ నటనకు మంచి మార్కులే పడ్డాయి.





'కాస్ట్' టీజర్ విడుదల

వరుణ్ సందేశ్, గగన్ బాబు , సత్యం రాజేశ్, రవి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సోషల్ డ్రామా 'కాస్ట్'. ఏకే జంపన్న రచన, దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని గోల్డెన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై తోట లక్ష్మీ కోటేశ్వరరావు నిర్మిస్తున్నారు. కశిక కపూర్, దివి వద్యా కథానాయికలుగా నటిస్తున్నారు. తాజాగా ఇంటెన్స్ అండ్ గ్రిప్పింగ్ టీజర్‌ను లాంచ్ చేశారు టీజర్ లాంచ్ ఈవెంట్‌లో డైరెక్టర్ శివ నిర్వాణ మాట్లాడుతూ ఈ సినిమాతో జంపన్నకు చాలా మంచి పేరు రావాలని, మరిన్ని సక్సెస్‌ఫుల్ సినిమాలు చేయాలని కోరుకుంటున్నానని తెలిపారు.ప్రొడ్యూసర్ కోటేశ్వరరావు మాట్లాడుతూ 'మా హీరోలు వరుణ్ సందేశ్, గగన్, రవితో పాటు మా టెక్నీషియన్లందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. అనూప్ రూబెన్స్ అద్భుతమైన మ్యూజిక్ చేశారు. త్వరలోనే పాటలు విడుదలవుతాయి. డైరెక్టర్ ఈ సినిమాను బ్రహ్మాండంగా తీశారు' అని అన్నారు. డైరెక్టర్ ఏకే జంపన్న మాట్లాడుతూ ఈ సినిమాలో వరుణ్ సందేశ్, రాజేశ్, రవి, గగన్ అద్భుతంగా నటించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాస్ రావు, నవీన్ ఎర్నేని, గగన్ బాబు, అనూప్ రూబెన్స్, రవి, సత్యం రాజేశ్, దివి వద్యా పాల్గొన్నారు.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,

Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com